teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 106 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 10 ఆగస్టు 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## టీమిండియా క్రికెటర్‌కు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సర్కార్

### సిరాజ్‌కు ఇంటి స్థలం కేటాయిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ



హైదరాబాద్, ఆగస్టు 09 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం మాట నిలబెట్టుకున్నది. టీమిండియా క్రికెటర్ మహ్మద్ సిరాజ్‌కు ఇంటి స్థలం కేటాయిస్తూ శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో 600 చదరపు గజాల స్థలాన్ని కేటాయించింది. టీ20 ప్రపంచకప్ విజయం అనంతరం స్వదేశానికి తిరిగి వచ్చిన సిరాజ్ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిరాజ్‌ను అభినందించిన రేవంత్ రెడ్డి

మిగతా 2 లో



## రాష్ట్రంలో మూడవ విడత రుణమాఫీపై కీలక ప్రకటన

ఆగస్టు 15న మూడో విడత రుణమాఫీ నిధులు విడుదల

వైరాబహిరంగ సభలో సీఎం ఆధ్వర్యంలో తుది రుణమాఫీ

వెల్లడించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



తెలంగాణ బ్యూరో, ఆగస్టు 09 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో మూడవ విడత రుణమాఫీపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక ప్రకటన చేశారు. ఆగస్టు 15న మూడో విడత రుణమాఫీ నిధులు విడుదల చేస్తామని వెల్లడించారు. శుక్రవారం ఆయన ఖమ్మం జిల్లా వైరా లో పర్యటించారు. ఈ సందర్భంగా

రైతుల కుటుంబాలలో చిచ్చు పెడుతున్న గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే.. బంగారు పంటలు పండే భూములను ప్రభుత్వం అప్పనంగా గుంజుకుంటుడంతో దిక్కుతోచక రైతులు గుండెలు బాదుకుంటున్నారు. పచ్చని పంట పొలాలను కలిగి మూడు పంటలు పండే భూములను కోల్పోతుండడంతో రైతులు గగ్గోలు పడుతున్నారు. ఏం చేయాలో తెలియక అయోమయ పరిస్థితిలో రైతులు కనబడ్డ వారినల్లా ప్రాధేయపడుతూ వేడుకుంటున్నారు. ఐనా వారి కఠినమైన మనుస్సులు కరగకపోవడంతో తీవ్రమైన ఆందోళనలో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే మా ప్రాణాలను తీస్తుందని నెత్తి నోరు బాదుకున్న పట్టించుకున్న నాధుడు ఒక్కరైనా కంటికి కానరాక రైతుల బతుకులు తెల్లారి పోతున్నాయి. బహిరంగ మార్కెట్లో ఒక ఎకరాకు కోట్ల రూపాయలు విలువ పలికిన అవేవీ మాకు పట్టవని ప్రభుత్వం అత్యంత తక్కువ ధరకు కొనుగోలు చేసే విధంగా ఎత్తుగడలు వేసి రైతులు నెత్తిపై గుదిబండలను మోపింది, ఇస్తే ఇవ్వండి లేకుంటే గుంజుకుంటామన్న చందంగా ప్రభుత్వ వ్యవరిస్తుండడంతో రైతులు బతుకులు పెనం మీద నుండి పోయిలో పడ్డ చందంగా మారి బతుకులు మసిబారి పోయే పరిస్థితి దాపురించింది



## రైతు కుటుంబాల్లో "గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే" చిచ్చు

### భూములుపోతే బతుకులు బజారున పడ్డట్టే



కనపడ్డ వారినల్లా ప్రాధేయపడ్డా కనికరం కరువే..!

గోడును పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం

గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే వద్దు : రైతులు

హన్మకొండ, ఆగస్ట్ 09 (తీన్మార్ న్యూస్): హన్మకొండ జిల్లాలోని అనేక మండలాలలో గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే రైతుల కుటుంబాలలో మంటలు పెట్టి బూడిద చేస్తుందన్న విమర్శలు ఉన్నాయి. కొద్ది గొప్పో తాతల తండ్రుల నుండి భూమిని కాపాడుకున్న రైతులు ఆ భూమిని కేంద్ర ప్రభుత్వం హైవే పేరుతో గుంజుకోవడం ఏమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు. వారి ప్రశ్నలను బాధలను వినే నాథుడు లేక నెత్తి నోరు కొట్టుకునే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాసిల్దార్ కార్యాలయం మొదలు

మిగతా 2 లో





## ఈ నెల 13 నుంచి జిల్లాల కలెక్టర్లు, అధికారులతో సమీక్షా

### అభివృద్ధి పనులు, కార్యక్రమాలపై దృష్టి పెట్టనున్న మంత్రి సీతక్క

తెలంగాణ బ్యూరో, ఆగష్టు 09 (తీన్మార్ న్యూస్): ఈ నెల 13 నుంచి రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాల వారీగా రోజుకో జిల్లాలో తమ శాఖలకు సంబంధించి జిల్లాల కలెక్టర్లు, అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నట్టు పంచాయతీరాజ్, మహిళా సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క వెల్లడించారు. 13వ తేదీ నుంచి (మధ్యలో వచ్చే సెలవు రోజులు, పబ్లిక్ హాలిడేస్ మినహాయించి) నిర్వహించే

మిగతా 2 లో

## దసరా నాటికి విధుల్లో చేరనున్న కొత్త టీచర్లు

### సెప్టెంబర్ చివరి నాటికి నియామక ప్రక్రియ పూర్తయ్యే అవకాశం



తెలంగాణ బ్యూరో, ఆగష్టు 09 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో దసరా నాటికి కొత్త టీచర్లు విధుల్లో చేరనున్నారు. సెప్టెంబర్ చివరి నాటికి డిఎస్‌సి ద్వారా ఉపాధ్యాయుల నియామక ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉంది. రాష్ట్రంలో 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నిర్వహించిన

మిగతా 2 లో



## ఇకపై తెలంగాణను ఫ్యూచర్ స్టేట్ పిలుద్దాం

### పిలుపునిచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్ పునర్నిర్మాణంలో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్, నెట్ జీరో సిటీ లాంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులతో తెలంగాణ రాష్ట్రం 'ది ఫ్యూచర్ స్టేట్' కు పర్యాయపదంగా నిలుస్తుందని, అందువల్ల ఇకపై తెలంగాణను ఫ్యూచర్ స్టేట్ పిలుద్దామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

తెలంగాణ బ్యూరో, ఆగష్టు 09 (తీన్మార్ న్యూస్): అమెరికా పర్యటనలో ఉన్న ఆయన తాజాగా కాలిఫోర్నియాలో ఇండియన్ కాన్సులేట్ జనరల్ నిర్వహించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బిజినెస్ రౌండ్‌టేబుల్‌లో టెక్ యునికార్న్స్ సీఈఓలను ఉద్దేశించి మాట్లాడారు. ఐటీ యూనికార్న్ ప్రతినిధులందరూ తెలంగాణకు రావాలని ఆహ్వానించారు. మీ భవిష్యత్తును ఆవిష్కరించుకొండి. అందరం

మిగతా 2 లో

## టీపీసీసీ నూతన అధ్యక్షుడి నియామకానికి రంగం సిద్ధం

### ముమ్మరంగా కాంగ్రెస్ అధినాయకత్వం కసరత్తు



న్యూ ఢిల్లీ, ఆగష్టు 09 (తీన్మార్ న్యూస్): టీపీసీసీ నూతన అధ్యక్షుడి నియామకంకు రంగం సిద్దమైంది. కాంగ్రెస్ అధినాయకత్వం ఈ దిశగా కసరత్తు ముమ్మరం చేసింది. పీసీసీ అధ్యక్షుడితో పాటుగా మంత్రివర్గ విస్తరణ పైన హైకమాండ్ అధికారికంగా నిర్ణయం వెల్లడించనుంది. కార్పొరేషన్లు, సంస్థలకూ చైర్మన్ల పేర్లను అధిష్ఠానం ఆమోదించనున్నట్లు సమాచారం. టీపీసీసీ చీఫ్ గా ఇద్దరి పేర్లను పార్టీ నాయకత్వం పరిశీలిస్తున్నట్లు

మిగతా 2 లో




## వీధి కుక్కలకు ఫుడ్ అందించేవారు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

రోడ్లపై ఎక్కడపడితే అక్కడ ఫుడ్‌పెట్టొద్దు

వెల్లడించిన జీహెచ్ఎంసీ అధికారులు

హైదరాబాద్, ఆగష్టు 09 (తీన్మార్ న్యూస్): వీధి కుక్కలకు ఫుడ్ అందించేవారు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జీహెచ్ఎంసీ అధికారులు తెలిపారు. రోడ్లపై ఎక్కడపడితే అక్కడ ఫుడ్‌పెట్టొద్దని, రిజిస్ట్రేషన్ చేసుకున్నవారికి ఒక లోకేషన్ కేటాయిస్తామని స్పష్టం చేశారు. వలంటీర్లతోపాటు సిటిజన్లు వీధి కుక్కలకు ఫుడ్‌పెట్టాలనుకుంటే తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. స్కూళ్లు, ప్లే గ్రౌండ్లు, జనవాసాలకు దూరంగా లోకేషన్స్ కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. దీంతో కుక్కల స్వైరవిహారం, దాడులు తగ్గే అవకాశం ఉంటుందని అధికారులు అంటున్నారు.

## పూడిక తీత అంశంపై సమావేశమైన మంత్రివర్గ ఉపసంఘం

### కేంద్రం నిర్ణయానికి అనుగుణంగా ముందుకు పోదాం




హైదరాబాద్, ఆగష్టు 09 (తీన్మార్ న్యూస్): నీటి పారుదల ప్రాజెక్టులలో పూడిక తీత అంశంపై సచివాలయంలో మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన ఈ భేటీ కొనసాగుతుంది. ఈ సమావేశంలో ఉపసంఘం సభ్యులు

మిగతా 2 లో



## సంచలన నిర్ణయం తీసుకున్న ఉస్మానియా విశ్వవిద్యాలయం

### పీహెచ్డీ ప్రవేశాల ప్రవేశ పరీక్షలు రద్దు చేయాలని నిర్ణయం

### పీహెచ్డీ అడ్మిషన్ కు యూజీసీ, నెట్ అర్హత ఉండాలని సూచనలు

హైదరాబాద్, ఆగష్టు 09 (తీన్మార్ న్యూస్): దేశంలోని పురాతన విశ్వవిద్యాలయాలలో ఒకటైన ఉస్మానియా విశ్వవిద్యాలయం సంచలన నిర్ణయం తీసుకుంది. పీహెచ్డీ ప్రవేశాల కోసం ప్రవేశ పరీక్షలను రద్దు చేయాలని నిర్ణయించింది. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ చేయాలనుకునే విద్యార్థులు ఇకపై యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) – నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నెట్)లో అర్హత

మిగతా 2 లో

## మీడియాతో "చిట్‌చాట్‌లో" కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

కవిత జైల్లో చాలా ఇబ్బందులు పడుతోంది

కవితకు బెయిల్ వచ్చే అవకాశం ఉందని కేటీర్ జోస్యం



హైదరాబాద్, ఆగష్టు 09 (తీన్మార్ న్యూస్): మీడియాతో చిట్‌చాట్‌తో కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. కవిత జైల్లో చాలా ఇబ్బందులు పడుతోందని అన్నారు. ఇప్పటివరకూ ఆమె 11 కిలోల బరువు తగ్గినట్లు తెలిపారు. బీపీ వల్ల రోజుకు రెండు

మిగతా 2 లో



## ఎస్సీ, ఎస్టీలకు క్రిమిలేయర్‌ను అమలు చేయవద్దు

### ప్రధాని మోడీకి బీజేపీకి చెందిన ఎస్సీ, ఎస్టీ ఎంపీలు విజ్ఞప్తి

.. వివరాలు 2లో

# రైతు కుటుంబాల్లో "గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే" చిచ్చు








Khammam-Warangal Greenfield Highway (108.24km) Crossing villages-2

| S.No | Village name | District | Taluk | S.No | Village name | District | Taluk |
|---|---|---|---|---|---|---|---|
| 27 | Alamkhantapet | Warangal | Nekkonda | 38 | Sangem | Warangal | Sangem |
| 28 | Topanpalli | | | 39 | Chintalapalli | | |
| 29 | Venkatapur | | | 40 | Ookal | | Geesugonda |
| 30 | Appiarasepet | | | 41 | Machapur | | |
| 31 | PuttiPoka | | | 42 | Geesugonda | | |
| 32 | Nekkonda | | | 43 | Manugonda | | |
| 33 | ChinnthaNekkonda | | Parvatgiri | 44 | Boduchintapalli | | |
| 34 | Chandrakonda | | Nekkonda | 45 | Peddapur | | Atmakur |
| 35 | Enugal | | Sangem | 46 | Mustyalapalli | | Damera |
| 36 | Teegarajupally | | | 47 | Agrampahad | | Atmakur |
| 37 | Thimmapur | | | 48 | Orugonda | | Damera |

**మొదటి పేజీ తరువాయి**

హైదరాబాదు, ఢిల్లీలోని రోడ్డు భవనాల శాఖ మంత్రులను కలిసి పలుమార్లు విన్నవించుకున్న లాభం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హన్మకొండ జిల్లా పరిధిలోని శాయంపేట, పరకాల, నడికుడా, దామేర మండలాలతో పాటుగా అనేక మండలాలలో గ్రీన్ ఫీల్డ్ హైవే రైతుల కుటుంబాలలో చిచ్చును రాజేసింది. గత మూడు సంవత్సరాల కాలంగా గ్రీన్ ఫీల్డ్ హైవే వద్దు అని రైతులు తలలు బాదుకునే పరిస్థితి చోటు చేసుకుంది. అప్పటి తెలంగాణ ప్రభుత్వం, ఇవ్వాలటి కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల గోడును పట్టించుకోవడంలేదని ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. మూడు పంటలు పండించి బంగారాన్ని తలపోసుకునే విధంగా ఉన్న భూములను కేంద్ర ప్రభుత్వం గ్రీన్ఫీల్డ్ నేషనల్ హైవే పేరుతో గుంజుకొని తమ బ్రతుకులను బుగ్గిపాలు చేస్తుందని రైతులు అక్రుషాన్ని వ్యక్తం చేస్తున్నారు. తమ భూములకు సరైన రేటును చెల్లించే వరకు భూమిని లాక్కునేది లేదని రైతు తెగేసి చెప్తున్నారు.

**ప్రత్యామ్నాయం ఉన్న పట్టించుకోని ప్రభుత్వం**

గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ను ఇతర హైవే లకు కలిపే విధంగా సౌలభ్యం ఉన్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని రైతులు అంటున్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే వలన తాతలు తండ్రుల నుండి వరసత్వంగా వచ్చిన భూమినే జీవనాధారంగా వ్యవసాయం చేస్తున్న వేలాది మంది రైతుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని రైతుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భూములను హైవేకు ఇవ్వబోమని డిమాండ్ చేస్తూ గ్రీన్ ఫీల్డ్ ట్యాబ్యునల్ లో పిర్యాదు చేసినా ప్రభుత్వం లెక్క చేయడం లేదు. భూములుపోతే తమ బతుకులు బజారున పడ్డట్టేనని బోరున విలపిస్తున్నారు. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అనేకమార్లు రైతుల తరపున వినతి పత్రాలను సమర్పించిన లాభం లేకుండా పోయిందని గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే రైతుల బాధిత నాయకుడు బూర్గుల రామచంద్రావు తెలిపారు. కోర్టుల చుట్టూ ప్రభుత్వ పెద్దల చుట్టూ రైతులు తిరిగి తిరిగి చెప్పులు కాళ్ల అరిగిపోతున్నాయని ఆవేదనతో తెలిపారు. గ్రామాలలో బహిరంగ మార్కెట్లో ఒక ఎకరానికి కోటి రూపాయలు విలువ పలకగా ప్రభుత్వం ఎకరాకు తొమ్మిది లక్షలు చెల్లిస్తామని పలకడంపై రైతుల తమకు ఆత్మహత్య శరణ్యమని వాపోతున్నారు. ప్రభుత్వాలు దిగివచ్చి రైతుల కష్టాలను చూసి గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ను రద్దు చేయాలని ఎన్నో ఆందోళనలు చేసిన ఫలితం లేదని తెలిపారు. వరంగల్ హనుమకొండ జిల్లాలోని వివిధ పరిధుల్లో ఉన్న నేషనల్ హైవేకు గ్రీన్ఫీల్డ్ హైవేను జతచేసి తమ భూములను కాపాడాలని వారు మొరపెట్టుకుంటున్నారు. భూపాలపల్లి నుండి వస్తున్న నేషనల్ హైవే ను మహబూబాబాద్ నుండి నేషనల్ హైవే ను జత చేసి తన భూములను తప్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ప్రత్యామ్నాయ మార్గం ఉన్నప్పటికీ ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంపై రైతులు కన్నెర్ర చేస్తున్నారు. తమ భూములను బహిరంగ మార్కెట్లో ఉన్న విధంగా ధరను చెల్లించాలని లేదంటే పరకాల మీదుగా నర్సంపేట మీదుగా మహబూబాబాద్ కి వెళ్లే నేషనల్ హైవేకు గ్రీన్ ఫీల్డ్ నేషనల్ కలిపి తమ భూములను కాపాడాలని రామచంద్రావు తెలిపారు. ప్రభుత్వం ఆ డిమాండ్ ను అంగీకరించినట్లయితే హన్మకొండ, వరంగల్ జిల్లాలోని బాధిత రైతులతో కలిసి పోరు చేయడమే కాక ప్రాణాలు కూడా కోల్పోయే పరిస్థితులను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు.

# రాష్ట్రంలో మూడవ విడత రుణమాఫీపై కీలక ప్రకటన

**మొదటి పేజీ తరువాయి**

మీడియాతో మాట్లాడుతూ ఈనెల 15న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా వైరాలో మూడో విడత రూ. 2 లక్షల రుణమాఫీ ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. పంద్రాగస్టున వైరాలో జరిగే బహిరంగ సభకి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని చెప్పారు. ఈ సభా ప్రాంగణంలోనే మూడవ విడత రుణమాఫీ నిధులను విడుదల చేస్తారని చెప్పారు. ఇప్పటివరకు రెండు విడతలుగా రూ.12,289 కోట్లు రుణమాఫీ చేశాం. రూ.లక్షన్నర వరకు రుణం ఉన్న వారికి నేరుగా అకౌంట్లలో డబ్బులు వేశాం. రెండు విడతల్లో కలిపి 16 లక్షల 29వేల కుటుంబాలకు రుణమాఫీ జరిగింది. రెండు లక్షల రుణమాఫీని ఆగస్టు 15 వరకు పూర్తి చేస్తాం" అని భట్టి స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, ఇందిరమ్మ రాజ్యంలో నిబద్ధతతో పని చేస్తున్నామని భట్టి పేర్కొన్నారు. రైతుల రుణాలు మాఫీ చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్న ఆయన... ఆగస్టు 15 న రైతులను రుణవిముక్తుల్ని చేస్తామన్నారు. ఇప్పటివరకు రెండు విడతలుగా రూ.12,289 కోట్లు రుణమాఫీ చేశాం. రూ.లక్షన్నర వరకు రుణం ఉన్న వారికి నేరుగా అకౌంట్లలో డబ్బులు వేశాం. రెండు విడతల్లో కలిపి 16 లక్షల 29వేల కుటుంబాలకు రుణమాఫీ జరిగింది. రెండు లక్షల రుణమాఫీని ఆగస్టు 15 వరకు పూర్తి చేస్తాం" అని భట్టి స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, ఇందిరమ్మ రాజ్యంలో నిబద్ధతతో పని చేస్తున్నామని భట్టి పేర్కొన్నారు. రైతుల రుణాలు మాఫీ చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్న ఆయన... ఆగస్టు 15 న రైతులను రుణవిముక్తుల్ని చేస్తామన్నారు. తన సొంత ప్రాంతమైన వైరా మండల అభివృద్ధికి కృషిచేసి జన్మభూమి రుణం తీర్చుకుంటానని భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వైరాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. భట్టి వైరా పర్యటనలో భాగంగా వైరాతోపాటు తన స్వగ్రామమైన స్నానాల లక్ష్మీపురంలో సుమారు రూ.81.52 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే, వైరాలో 100 పడకల ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. వైరా మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు అమృత్ 2.0 పథకం కింద రూ.26.87 కోటు మంజూరయ్యాయి. ఈ పనులు చేపట్టేందుకు ముందుగా మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం వైరాలోని టీజీఆర్ఎస్ పాఠశాల సమీపంలో నూతనంగా నిర్మించే 100 పడకల ఆస్పత్రికి ఆయన శంకుస్థాపన చేశారు. వైరా రిజర్వాయర్ ఆధునీకీకరణ పనులు చేపట్టేందుకు కుడి కాల్వ హెడ్ స్లూయిస్ వద్ద శంకుస్థాపన చేశారు. తన సొంత గ్రామంలో రూ.65 లక్షలతో నిర్మించనున్న బాతింగ్ ఘాట్, రూ.4.20 కోట్లతో నిర్మించనున్న చెక్ డ్యామ్, రూ.7.70 కోట్లతో నిర్మించనున్న రిటెయినింగ్ వాల్ నిర్మాణ పనులకు భట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తన స్వగ్రామమైన స్నానాల లక్ష్మీ పురంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని, వైరా మండల అభివృద్ధికి కృషిచేసి జన్మభూమి రుణం తీర్చుకుంటానని హామీ ఇచ్చారు.

# ఈ నెల 13 నుంచి జిల్లాల కలెక్టర్లు, అధికారులతో సమీక్షా

**మొదటి పేజీ తరువాయి**

శాఖల సమీక్షల్లో ఆయా శాఖల అధికారుల నుంచి అమలౌతున్న అభివృద్ధి పనులు, మొత్తంగా సాగుతున్న కార్యక్రమాలపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టనున్నట్టు తెలియజేశారు. ఇటీవలే సచివాలయంలోని తన ఛాంబర్లో మీడియా ప్రతినిధులతో మంత్రి సీతక్క ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన నుంచి తిరిగి వచ్చాక అంగన్వాడిలలో ప్లే స్కూల్స్‌ను ప్రారంభించే కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభిస్తామన్నారు. ఇంతదాకా నగరాలు, పట్టణ ప్రాంతాల్లో అధికంగా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ (సీఎస్ఆర్) ఫండ్స్‌ను కార్పొరేట్ సంస్థలు వినియోగిస్తుండగా ఈ విధానంలో మార్పు తీసుకొచ్చేందుకు గ్రామీణ ప్రాంతాల్లో ఈ నిధులను వినియోగించాలని తాను చేసిన సూచనపై సానుకూలంగా స్పందించిన సంస్థలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఒక్కో సంస్థ ఒక్కో గ్రామాన్ని దత్తత తీసుకుని, స్కూల్ బిల్డింగ్, ఆసుపత్రి, హాస్టల్ ఇలా ఏదైనా ప్రజలకు నిత్యం ఉపయోగపడే గుర్తుండిపోయే పని చేపట్టాలని ఇటీవల భేటీలో చేసిన సూచనలకు కార్పొరేట్ సంస్థలు ముందుకు రావడం ముదావహమన్నారు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో సిఎస్ఆర్ ఫండ్స్ పెట్టేందుకు వివిధ కార్పొరేట్ సంస్థల సంసిద్ధత వ్యక్తం చేయడంతో, గ్రామాల్లో మేలైన మార్పులు చోటుచేసుకుంటాయనే ఆశాభావాన్ని సీతక్క వ్యక్తం చేశారు.

# ఎస్సీ, ఎస్టీలకు క్రిమిలేయర్‌ను అమలు చేయవద్దు

న్యూ ఢిల్లీ, ఆగష్టు 09 (తీన్మార్ న్యూస్): ఎస్సీ, ఎస్టీలకు క్రిమిలేయర్ ను అమలు చేయవద్దని ప్రధాని నరేంద్ర మోడీకి బీజేపీకి చెందిన ఎస్సీ, ఎస్టీ ఎంపీలు విజ్ఞప్తి చేశారు. ఇటీవల ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు తీర్పు వెలువరిస్తూ ఎస్సీ, ఎస్టీలకు క్రిమిలేయర్ పరిశీలనపై వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిందే. ఈ నేపథ్యంలో శుక్రవారం పార్లమెంట్ హౌస్ లో సుమారు 100 మంది బీజేపీకి చెందిన లోక్ సభ, రాజ్యసభకు చెందిన ఎస్సీ, ఎస్టీ ఎంపీలు ప్రధానిని కలిసి తమ సామాజిక వర్గాలకు క్రిమిలేయర్ వద్దని మెమోరాండం అందజేశారు. తమ విజ్ఞప్తిపై ప్రధాని సాకుకూలంగా స్పందించినట్లు ఈ సమావేశం అనంతరం ఎంపీలు మీడియాకు వెల్లడించారు. ఎంపీల సమావేశానికి సంబంధించిన ఫోటోలను ప్రధాని మోదీ సైతం తన వ్యక్తిగత ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో షేర్ చేశారు. శుక్రవారం ఎస్సీ/ఎస్టీ ఎంపీల డెలిగేషన్ సమావేశం అయిందని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల సాధికారత కోసం నిబద్ధతతో ఉన్నామని పునరుద్ఘాటించారు.

# టీపీసీసీ నూతన అధ్యక్షుడి నియామకానికి రంగం సిద్ధం

**మొదటి పేజీ తరువాయి**

తెలుస్తోంది. రేవంత్ ఛాయిస్ గా ఆ ఇద్దరి పేర్లలో ఒకరిని ఖరారు చేయనున్నారు.
టీపీసీసీ అధ్యక్షుడిగా ఆగస్టు 15 తరువాత తెలంగాణ కాంగ్రెస్ కు నూతన సారథిని పార్టీ ప్రకటించనుంది. ఏఐసీసీని విస్తరించే పనిలో ఉన్న అధిష్ఠానం ఆ ప్రక్రియ పూర్తయిన తర్వాతేరాష్ట్ర మంత్రివర్గ విస్తరణపై దృష్టి సారించే ఆలోచనలో ఉన్నట్లు చెబుతున్నాయి. నూతన పీసీసీ అధ్యక్షుడి ఎంపిక పై సీఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్ వచ్చిన తర్వాత సమావేశం జరగనున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ నెల 15 తర్వాత సీఎం, భట్టి, ఉత్తమ్‌ను ఢిల్లీకి పిలిపించుకుని తుది సంప్రదింపులు జరుపుతారని, చివరి వారంలో కొత్త టీపీసీసీని ప్రకటిస్తారని పేర్కొంటున్నాయి.

**కాంగ్రెస్ కసరత్తు**

బీసీ లేదా లంబాడాల నుంచి అధ్యక్షుడిని ఎంపిక చేసే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. బీసీల్లో గౌడ సామాజిక వర్గం నుంచి ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్, మధుయాష్కీగౌడ్ పేర్లను పరిశీలించిన అధిష్ఠానం యాష్కీ వైపే మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. అలాగే లంబాడాల నుంచి ఎంపీ బలరాంనాయక్ పేరును ప్రధానంగా పరిశీలిస్తోంది. ఎస్సీ సామాజిక వర్గం నుంచి ఎంపిక చేయాలనుకుంటే ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ పేరునే ప్రధానంగా పరిగణనలోకి తీసుకుంటారని చెబుతున్నారు.

**కొత్త సమీకరణలు**

తెరపైకి కొత్త సమీకరణాలు వచ్చేందుకూ ఆస్కారం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. నలుగురు కార్యనిర్వాహక అధ్యక్షుల్లో ఒకటి రెడ్డి సామాజిక వర్గం, రెండోది మైనారిటీలకు కేటాయించనున్నట్లు చెబుతున్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీల్లో ఏ సామాజిక వర్గం నుంచి టీపీసీసీ చీఫ్‌ను ఎంపిక చేస్తే ఆ సామాజిక వర్గానికి కార్యనిర్వాహక అధ్యక్షుడి పోస్టు ఉండదంటున్నారు. మిగిలిన రెండు వర్గాల వారికి ఆ పదవి దక్కనున్నట్లు చెబుతున్నారు. ప్రచార కమిటీ చైర్మన్‌గా మాజీ ఎమ్మెల్యే తూర్పు జగ్గారెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. నామినేటెడ్ పదవులను భర్తీ చేయాలని పార్టీ నిర్ణయించింది.

# టీమిండియా క్రికెటర్ కు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సర్కార్

**మొదటి పేజీ తరువాయి**

ప్రభుత్వ ఉద్యోగం, హైదరాబాద్‌లో ఇంటి స్థలం ఇస్తామని హామీ ఇచ్చారు. తాజాగా సిరాజ్‌కు ఇంటిస్థలం కేటాయించారు. కాగా, ఇటీవల జరిగిన మంత్రివర్గ సమావేశంలో మహ్మద్ సిరాజ్‌కు ఇంటి స్థలంతో పాటు గ్రూప్–1 ఆఫీసర్ పోస్టు కూడా ఇవ్వాలని నిర్ణయించిన విషయం తెలిసిందే.

# పూడిక తీత అంశంపై సమావేశమైన మంత్రివర్గ ఉపసంఘం

**మొదటి పేజీ తరువాయి**

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎక్సయిజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, సహాయ కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, నీటిపారుదల శాఖా సలహాదారుడు ఆదిత్యా దాస్, మైన్స్ మరియు జియాలజీ కార్యదర్శి సురేంద్ర మోహన్, డైరెక్టర్ సుశీల్ కుమార్, ఇ.యన్.సి అనిల్ కుమార్, డిప్యూటీ ఇ.యన్.సి కే.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రాజెక్టుల పూడికతీతకు కేంద్రం అనుమతులు ఇచ్చిందని అధికారులకు తెలిపారు. అనుమతులు ఇచ్చిన సమయంలో పర్యావరణ అనుమతులు అవసరం లేదని స్పష్టం చేసిందన్నారు. అందుకు అనుగుణంగా ముందుకు పోదాం కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా ముందుకు పోదామని అధికారులకు మంత్రి సూచించారు. పూడికతీత అంశంపై నీటిపారుదల మరియు మైన్స్ జియాలజీ సమావేశమై ఒక నిర్ణయానికి రావాలని తెలిపారు. ప్రాజెక్టులకు ఎటువంటి నష్టం జరగకుండా ఉండేలా పూడిక తీత పనులు చేపట్టాలని సూచించారు. ప్రాజెక్టుల రక్షణలో రాజీ పడొద్దు పూడిక తీత సమయంలో సారవంతమైన మట్టి లభ్యత ఉంటే రైతాంగానికి ఉచితంగా ఇవ్వాలన్నారు. అందుకు గాను రవాణా చార్జీలు రైతులే భరించే విధంగా విధి విధానాలు రూపొందించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులకు సూచించారు.

## సంచలన నిర్ణయం తీసుకున్న ఉస్మానియా విశ్వవిద్యాలయం

**మొదటి పేజీ తరువాయి**

సాధించాలని తెలిపింది. ప్రవేశ పరీక్షల స్థానంలో పీహెచ్‌డీ అడ్మిషన్ల కోసం నెట్ స్కోర్‌లను ఉపయోగించాలని యూజీసీ యూనివర్సిటీలకు నోటీసు జారీ చేసిన నేపథ్యంలో ఓయూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.
ఈ క్రమంలో ఓయూ రిజిస్ట్రార్, ప్రొఫెసర్ పి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ యూజీసీ నిబంధనల ప్రకారం, పిహెచ్‌డి ప్రవేశాలు ఇక నుండి నెట్ స్కోర్‌ల ద్వారా మాత్రమే జరుగుతాయని, ప్రత్యేకంగా ఓయూ నుండి ఎలాంటి పిహెచ్‌డి ప్రవేశ పరీక్షలు నిర్వహించబడవని తెలిపారు. కాగా ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇప్పటికే కేటగిరీ – ఐ జెఆర్ఎఫ్ కింద పీహెచ్డీ అడ్మిషన్‌లను ప్రారంభించింది. వచ్చే జూన్ 2024 నుండి పీహెచ్డీ ప్రవేశల కోసం నెట్ లో అర్హత సాధించివుండాలని తెలిపింది. అయితే ఇంతకముందు ఓయూ లో పీహెచ్డీ అడ్మిషన్‌లను జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ (జెఆర్ఎఫ్), నెట్ /సెట్ క్వాలిఫైడ్ మరియు పీహెచ్డీ ప్రవేశ పరీక్ష ద్వారా మూడు కేటగిరీల్లో నిర్వహించేవారు.కానీ ఇక నుండి కేవలం యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) – నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నెట్)లో అర్హత సాధించాల్సి ఉంటుంది.

## నీట్ పీజీ విషయంలో జోక్యంపై సుప్రీం కోర్టు నిరాకరణ

**రీషెడ్యూల్ చేయాడానికి ఆదేశాలివ్వలేమని స్పష్టం**





న్యూ ఢిల్లీ, ఆగష్టు 09 (తీన్మార్ న్యూస్): నీట్ పీజీ 2024 విషయంలో జోక్యం చేసుకునేందుకు సుప్రీం కోర్టు నిరాకరించింది. నీట్ పీజీ 2024 పరీక్షను రీషెడ్యూల్ చేయాలని ఆదేశాలివ్వలేమని స్పష్టం చేసింది. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్‌తో నేతృత్వంలోని అపెక్స్ కోర్టు బెంచ్ ఈ వ్యాఖ్యలు చేసింది. ఎగ్జామ్‌ను రీషెడ్యూల్ చేయలేమని రెండు లక్షల మంది విద్యార్థులు, నాలుగు లక్షల మంది తల్లిదండ్రులపై ప్రభావం పడుతుందని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. ఐదుగురు పిటిషన్లర కోసం రెండు లక్షల మంది విద్యార్థుల భవిష్యత్‌ను రిస్క్‌లో ఉంచలేమని ధర్మాసనం తెలిపింది. నీట్ 2024 పరీక్షా కేంద్రాలు సుదూరంగా ఉన్నాయని, పరీక్షకు హాజరవడానికి అసౌకర్యంగా ఉంటుందని పిటిషనర్ పేర్కొన్నారు. 185 టెస్ట్ సెంటర్లను ప్రకటించారని, ట్రైన్ టికెట్లు దొరక్క, విమాన టికెట్ల ధరల పెంపు కారణంగా ఎంతో మంది విద్యార్థులు ఇబ్బందిపడే పరిస్థితి ఉందనేది పిటిషనర్ తరపు వాదన. నీట్ పీజీ 2024 పరీక్ష ఆగస్ట్ 11న జరగనుంది. రెండు షిఫ్టులలో జరుగుతుంది. ఇటీవల నీట్ యూజీ పేపర్ లీక్, పోటీ పరీక్షల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో ఎన్‌బీఈఎంఎస్ (నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్) జూన్ 23న జరగాల్సిన నీట్ పీజీ పరీక్షను వాయిదా వేసిన సంగతి తెలిసిందే. దేశవ్యాప్తంగా దాదాపు 52 వేల మంది పోస్ట్ గ్రాడ్యుయేషన్ సీట్ల కోసం ప్రతి ఏడాది దాదాపు రెండు లక్షల మంది ఎంబీబీఎస్ గ్రాడ్యుయేట్లు నీట్ పరీక్ష రాస్తుంటారు.

## హాకీ రజత పతాక పోరులో భారత్, స్పెయిన్‌పై విజయం




న్యూ ఢిల్లీ, ఆగష్టు 09 (తీన్మార్ న్యూస్): పారిస్ ఒలింపిక్స్ లో గురువారం జరిగిన హాకీ రజత పతాక పోరులో భారత్, స్పెయిన్ పై 2–1 తేడాతో విజయం సాధించిన సంగతి తెలిసిందే. అయితే భారత పురుషుల హాకీ జట్టు గోల్ కీపర్ పీ.ఆర్. శ్రీజేష్ గురువారం తన చివరి మ్యాచ్ ఆడేశాడు. ఈ సారి జరిగే పారిస్ ఒలింపిక్స్ క్రీడలే తనకు ఆఖరివని విశ్వ క్రీడల ప్రారంభానికి ముందే శ్రీజేష్ ప్రకటించాడు. టోర్నీలో జరిగిన ప్రతి మ్యాచులో తన అద్భుత ప్రదర్శన కొనసాగిస్తూ ప్రత్యర్థి జట్లకు అడ్డుకట్టగా నిలబడి, భారత్ కాంస్య పతకం గెల్వడంలో ముఖ్యమైన పాత్ర పోషించాడు. ఈ కారణంగా అతన్ని పతాకదారుడిగా ఎంపిక చేశారు. అయితే షూటర్ మను భాకర్ పేరును పతాకదారిగా ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ ఇదివరకే ప్రకటించింది. కాగా షూటర్ మను భాకర్ విశ్వ క్రీడల్లో ఒకే సారి రెండు కాంస్య పతకాలు గెలిచి చరిత్ర సృష్టించింది. పారిస్ ఒలింపిక్స్ ముగింపు వేడుకల్లో భారత జాతీయ జెండా పతాకధారి అవకాశాన్ని తాజాగా హాకీ గోల్‌కీపర్ పీ. ఆర్. శ్రీజేష్‌కు కూడా కల్పించారు. పీ. ఆర్. శ్రీజేష్, మను భాకర్ భారత పతాకధారులుగా ఉంటారని భారత ఒలింపిక్ సంఘం శుక్రవారం ప్రకటించింది. శ్రీజేష్ విషయంలో ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ సభ్యులు భావోద్వేగపూరిత నిర్ణయాన్ని తీసుకున్నట్లు ఐఓఏ అధ్యక్షురాలు పీ.టీ. ఉష తెలిపారు. దీంతో ముగింపు వేడుకల్లో భారత పతాకధారులుగా పీఆర్ శ్రీజేష్, మను భాకర్ ఉండనున్నారు.

# ఇకపై తెలంగాణను ఫ్యూచర్ స్టేట్ పిలుద్దాం

**మొదటి పేజీ తరువాయి**

కలిసికట్టుగా సరికొత్త భవిష్యత్తును తీర్చిదిద్దుకుందాం అని పిలుపునిచ్చారు. తెలంగాణకు ట్యాగ్ లైన్:
సీఎం మాట్లాడుతూ ఇప్పటి వరకు మేము న్యూయార్క్, న్యూజెర్సీ, వాషింగ్టన్ డీసీ, టెక్సాస్‌లో పర్యటించాం. ఇప్పుడు కాలిఫోర్నియాలో ఉన్నాం. అమెరికాలో ప్రతి రాష్ట్రానికి ఒక ప్రత్యేక లక్ష్యం ఆ లక్ష్యాన్ని సూచించే నినాదం ఉంది. అవుటాఫ్ మెనీ వన్ అనేది న్యూయార్క్ స్టేట్ నినాదం. టెక్సాస్‌ను లోన్ స్టార్ స్టేట్ అని పిలుస్తారు. కాలిఫోర్నియాకు యురేకా అనే నినాదం ఉంది. కానీ మన దేశంలోని రాష్ట్రాలకు ఇటువంటి ప్రత్యేక నినాదాలేమీ లేవు. ఇప్పటినుంచి మన తెలంగాణ రాష్ట్రానికి అటువంటి ఒక లక్ష్య నినాదాన్ని ట్యాగ్ లైన్ గా పెట్టుకుందాం. ఇకపై మన రాష్ట్రాన్ని తెలంగాణ ఫ్యూచర్ స్టేట్.. అని పిలుద్దాం అని సీఎం ప్రకటించారు.

# దసరా నాటికి విధుల్లో చేరనున్న కొత్త టీచర్లు

**మొదటి పేజీ తరువాయి**

డిఎస్సి పరీక్షలు ఈనెల 5వ తేదీతో ముగిసాయి. గత 18వ తేదీన ప్రారంభమైన ఈ పరీక్షలను 55 కేంద్రాలలో షిఫ్టుల వారీగా ఆన్‌లైన్ విధానంలో నిర్వహించారు. డిఎస్సి పరీక్షలు ముగిసిన నేపథ్యంలో ఆయా ప్రశ్నాపత్రాలకు సంబంధించిన ప్రాథమిక కీ లను ఒకటి రెండు రోజుల్లో విడుదల చేయనున్నారు. అనంతరం ప్రాథమిక కీ లపై అభ్యంతరాలను స్వీకరిస్తారు. నిపుణుల కమిటీ అభ్యర్థుల నుంచి వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన తర్వాత ఆయా ప్రశ్నాపత్రాల తుది కీ ఖరారు చేస్తారు. ఈ ప్రక్రియ దాదాపు రెండు వారాలలో ముగియనుంది. ఈసారి ఆన్‌లైన్ విధానంలో డిఎస్సి నిర్వహించిన నేపథ్యంలో తుది కీ ఖరారైన వారం పది రోజుల్లో ఫలితాలు వెల్లడించే అవకాశం ఉంటుంది. అంటే సెప్టెంబర్ నెలలో డిఎస్సి ఫలితాలు వెలువడే అవకాశాలు కనిపిస్తున్నాయి. డిఎస్సి ఫలితాలు వెలువడిన తర్వాత ఆయా పోస్టులకు 1:3 నిష్పత్తిలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించి ఉపాధ్యాయ పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తారు. ఈ ఏడాది అక్టోబర్ 12వ తేదీన దసరా పండుగ ఉన్నది. సెప్టెంబర్ చివరి నాటికి ఉపాధ్యాయ నియామక ప్రక్రియ పూర్తయితే దసరా నాటికి కొత్త టీచర్లు విధుల్లో చేరనున్నారు.

**డిఎస్సికి 87.61 శాతం హాజరు నమోదు**

డిఎస్సి పరీక్షలకు మొత్తం 2,79,957 మంది దరఖాస్తు చేసుకోగా, వారిలో 2,45,263 (87.61 శాతం) మంది అభ్యర్థులు హాజరయ్యారు. స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు 1,61,745 మందికి 1,37,872 (85.24 శాతం), సెకండరీ గ్రేడ్ టీచర్(ఎస్‌జిటి) పోస్టులకు 88,005కి 81,053 (92.10 శాతం), లాంగ్వేజ్ పండిట్ పోస్టులకు 18,211కు 16,092(88.36 శాతం), పిఇటి పోస్టులకు 11,996కు 10,246(85.41 శాతం) మంది హాజరయ్యారు. రాష్ట్రంలో తొలిసారి కంప్యూటర్ బేస్డ్ టెస్ట్(సిబిటి) విధానంలో డిఎస్సి పరీక్ష నిర్వహించారు. కొత్త టీచర్లు వచ్చే వరకు తాత్కాలికంగా సర్దుబాటు

ఉపాధ్యాయ నియామక ప్రక్రియ పూర్తయి కొత్త టీచర్లు విధుల్లో చేరేంతవరకు ప్రస్తుతం ఉన్న టీచర్లను పాఠశాల విద్యాశాఖ సర్దుబాటు చేసింది. ఇటీవల జరిగిన ఉపాధ్యాయ పదోన్నతులు, బదిలీల తర్వాత కొన్ని పాఠశాలల్లో టీచర్లు ఎక్కువగా ఉండగా, మరికొన్ని పాఠశాలల్లో తక్కువగా ఉన్నారు. అయితే విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సమీప పాఠశాలల్లో ప్రస్తుతం ఉన్న ఉపాధ్యాయులను తాత్కాలికంగా సర్దుబాటు చేశారు. కొత్త టీచర్లు వచ్చిన తర్వాత విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులను నియమించనున్నారు. కొత్త టీచర్లు విధుల్లో చేరిన తర్వాత విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయుల కేటాయించేందుకు పాఠశాల విద్యాశాఖ చర్యలు చేపడుతోంది.

# మీడియాతో "చిట్‌చాట్‌లో" కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

**మొదటి పేజీ తరువాయి**

ట్యాబ్లెట్స్ వేసుకోవాల్సి వస్తోందని అన్నారు. వచ్చే వారం కవితకు బెయిల్ వచ్చే అవకాశం ఉందని జోస్యం చెప్పారు. బెయిల్ కోసం నిన్న అప్పీల్ చేసినట్లు తెలిపారు. సిసోడియాకు బెయిల్‌పై ఆలోచించి మాట్లాడాలని అన్నారు. సిసోడియాకు బెయిల్ వచ్చింది కాబట్టి మిగతా వారికి కూడా వచ్చే ఛాన్స్ ఉందని అన్నారు. జైలుకు వెళ్లి వచ్చిన వారు భవిష్యత్‌లో పెద్ద లీడర్లు అయ్యారని పేర్కొన్నారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## ఊపిరి లేని 'ఉపాధి హామీ'

పల్లెల్లోని నిరుపేదలకు ఉపాధి కల్పించి వారి జీవన వ్యయానికి లోటు లేకుండా ఆసరా కల్పించాలన్న ప్రధాన లక్ష్యంతో ఆనాటి యుపిఎ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలులోకి తెచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం (ఎంజిఎన్ఆర్ఇజిఎస్) నిర్వీర్యం అయ్యేలా ప్రస్తుత మోడీ ప్రభుత్వం విధానాలు ఉంటున్నాయి. ఆధార్ అనుసంధానం చేయడంతో చాలా వరకు ఉపాధి కల్పన తగ్గిపోయిన ఉదంతాలు కనిపిస్తుండగా ఇప్పుడు ఈ పథకంలో నిరుద్యోగ భృతి అన్న అంశాన్ని ప్రవేశపెట్టి విధానాలను లోపభూయిష్టంగా అమలు చేస్తున్నారు. మొత్తం 25.25 కోట్ల మంది నమోదైన ఉపాధి హామీ కార్మికులు కాగా, వారిలో ఆధార్ కార్డు ఉన్న వారు 14.35 కోట్ల మంది మాత్రమే ఉంటారని తెలుస్తోంది. మిగతా అసలు కార్మికులైన జాబ్‌కార్డులు గలవారి సంగతి ప్రశ్నార్థకంగా మారింది. ఆధార్ ఉన్నవారికే ఈ పథకం ద్వారా ఉపాధి పనులు ఇవ్వాలని 2022 ఏప్రిల్ నుంచి రాష్ట్రప్రభుత్వాలకు కేంద్రం ఆదేశాలు జారీ చేస్తోంది. ఫలితంగా ఈ పథకం నుంచి ఆధార్ కార్డు లేని 7.6 కోట్ల మంది తప్పుకోవలసి వచ్చింది. కేంద్రం ఆధునిక సాంకేతికతలను ప్రయోగించడం ద్వారా 2023 నాటికి ఈ పథకం క్షీణస్థితికి దిగజారింది. అంతేకాదు 2023 కేంద్ర బడ్జెట్‌లో ఈ పథకానికి అతి తక్కువగా రూ. 60 వేలు కోట్లే కేటాయించారు. ఈ విధంగా రానురాను బడ్జెట్‌లో కేటాయింపులు పలచబడిపోవడంతో వందరోజులు పని కల్పించడానికి బదులు 16 రోజులకు మాత్రమే పనులు అప్పగిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో పథకం అమలు పారదర్శకంగా ఉండాలన్న నెపంతో నిరుద్యోగ భృతి అన్న అంశాన్ని ఈ పథకంలో ఇమిడ్చారు. దీనికి కూడా నిధుల కేటాయింపు కంటితుడుపుగా ఉంటున్నాయి. 202324 కు సంబంధించి వివిధ రాష్ట్రాలకు కేవలం రూ. 90,000 మాత్రమే నిరుద్యోగ భృతి కింద కేటాయించారు. అది కార్మికులకు పనిలేనప్పుడే అందజేస్తారు. అదే 202223లో రూ.7.8 లక్షలు కేటాయించారు. 2024 ఆర్థిక సర్వే పార్లమెంట్‌లో జులై 22న సమర్పించిన నివేదికలో ఈ గణాంకాలు చాలా లోపభూయిష్టంగా ఉన్నాయని, పనిలేని దినాల డిమాండ్‌కు సంబంధించి వాస్తవ సంఖ్యను ప్రతిబింబించడం లేదని వ్యాఖ్యలు వచ్చాయి. లబ్ధిదారులకు తరచుగా కావలసిన పని అందడం లేదని, పనికి ఉన్న డిమాండ్‌ను కచ్చితమైన సమయాల్లో బ్లాక్ స్థాయి అధికార యంత్రాంగం రిజిస్టర్ చేయడం లేదని సర్వే వెల్లడించింది. తత్ఫలితంగా అధికారిక డేటా ఎంజిఎన్ఆర్ఇజిఎ పనుల వాస్తవ డిమాండ్‌ను ప్రతిబింబించకపోవచ్చని నివేదిక పేర్కొంది. ఈ పథకంలో రిపోర్టింగ్ లోపాలను కూడా ఎత్తి చూపింది. ఉపాధి వాస్తవంగా కల్పించినప్పుడు మాత్రమే పని డిమాండ్ పోర్టల్‌లో రిపోర్టు చేయడమవుతోంది. బహుశా నిరుద్యోగ భృతి విషయంలో రాష్ట్ర ప్రభుత్వ సొమ్మును ఆదా చేయడానికి కావచ్చు. ఈ ఎంజిఎన్ఆర్ఇజిఎ 2005 పథకం లోని సెక్షన్ 7(1) ప్రకారం ఈ పథకం కింద ఎవరైనా ఉపాధి కోసం దరఖాస్తు చేస్తే 15 రోజుల్లోగా వారికి ఉపాధి కల్పించలేనప్పుడు ఆ వ్యక్తికి రోజువారీ నిరుద్యోగ భృతిని చెల్లించవలసి ఉంటుంది. ఆర్థిక సంవత్సరంలో మొదటి 30 రోజుల పాటు వేతనం రేటులో నాలుగో వంతు చెల్లించాలి. మిగతా కాలానికి సగానికి సగం చెల్లించాలి. అయితే ఈ చట్టం అమలుకు ప్రధాన సమస్య నిరుద్యోగ భృతికి నిధుల కేటాయింపు చాలా తక్కువ కావడం. 202223, 202324లో కేవలం ఆరు రాష్ట్రాలు మాత్రమే నిరుద్యోగ భృతిని చెల్లించాయి. అంతకు ముందు రెండు ఆర్థిక సంవత్సరాల్లో 202122, 202021లో కేవలం మూడు, నాలుగు రాష్ట్రాలు క్రమంగా నిరుద్యోగ భృతిని చెల్లించాయి. 2019 20లో ఏ రాష్ట్రం నిధులను చెల్లించలేదు. అయితే గ్రామీణ ఉపాధి పథకం కార్డు హోల్డర్లు నిరుద్యోగ భృతి అందుకోలేకపోవడానికి ముఖ్య కారణం తమ డిమాండ్‌కు సంబంధించిన రిజిస్టరింగ్ రశీదును తీసుకోకపోవడమేనని తెలుస్తోంది. ఈ విషయంలో బ్లాక్ స్థాయి అధికార యంత్రాంగం అసమర్థతే అన్న ఆరోపణలు వస్తున్నాయి. కానీ ఈ పథకానికి బడ్జెట్‌లో కేంద్రం చేసిన కేటాయింపులకు, లబ్ధిదారులకు మధ్య రాష్ట్ర ప్రభుత్వాలు తరచుగా నలిగిపోవడాన్ని చూస్తుంటాం. ఈ ఏడాది ఫిబ్రవరిలో గ్రామీణాభివృద్ధిపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమర్పించిన నివేదికలో కేంద్రం ఈ విషయాన్ని ఉన్నత స్థాయిలో రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలతో చర్చించి తగిన నిధులు కేటాయించడంతో పాటు సరైన మార్గదర్శకాలు విధిస్తేనే రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ భృతి కల్పించడంలో తమ రాజ్యాంగపరమైన విధుల నిర్వహణలో విఫలం కావన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇవన్నీ పరిశీలిస్తే ఉపాధి పథకం అసలు లక్ష్యానికి ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం పొగపెట్టడమే కాకుండా ఊపిరి తీసేస్తున్నట్టు కనిపిస్తోంది.

## క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందాం

### ప్రజాసంఘాల నాయకులు. బాల్ రెడ్డి మండ్ల రాజు

పెబ్బేరు, ఆగస్టు 09 (తీన్మార్ న్యూస్): జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్లు అండ్ సంయుక్త కిసాన్ మోర్చ పిలుపుమేరకు సిఐటియు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పెబ్బేర్ మండల కేంద్రం సుభాష్ చంద్రబోస్ చౌరస్తా దగ్గర కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, కార్మిక, ప్రజావ్యతిరేక బడ్జెట్ ను నిరసిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి. సిఐటియు జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు మాట్లాడుతూ. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందాం అని ఆగస్టు 9న 1942లో ఈ దేశాన్ని వదిలి వెళ్ళండి అని తెల్లదొరలకు పిలిపిస్తే, నేడు నరేంద్ర మోడీ ఎర్ర తివాచీ పరచి విదేశీ గుప్త కంపెనీలకు స్వాగతం పలుకుతున్నారని విమర్శించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రకటించాలన్నారు. కేంద్రంలో మూడవసారి అధికారం చేపట్టిన వెంటనే బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తన నయా వూ దారవాద సంస్కరణలను దూకుడుగా కొనసాగించడానికి వందరోజుల లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. అందుకే తమకు ప్రజలు అధికారాన్ని కట్టబెట్టారని మోడీ ప్రభుత్వం చాటుకుంటుంది. లేబర్ కోడ్లను నోటిఫై చేయడం. భారతీయ న్యాయ సంహిత 2023ను అమలు చేయడం, నేషనల్ మానిటైజేషన్ పైప్లైన్ ద్వారా పెద్ద కార్పొరేట్లకు ఆర్థిక వెసులుబాట్లు కల్పించే చర్యలు వేగవంతం చేసింది. సామాన్యులకు మాటల్లో, సంపన్నులు.కార్పొరేట్లకు మూటలు వడ్డించేవిధంగా మోడీ ప్రభుత్వం కేంద్రంలో బడ్జెట్ ప్రవేశపెట్టిందని



విమర్శించారు. అత్యంత కీలకమైన వ్యవసాయ, పారిశ్రామిక రంగానికి ఈ బడ్జెట్ ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. కానీ అన్ని రంగాల్లో కార్పొరేట్లకే పెద్ద పీట దక్కిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటీకరణలో భాగంగా సింగరేణి 61 బ్లాక్ లను ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టే ప్రక్రియను ఇప్పటికే ప్రారంభించింది. మన ఓట్లతో తెలంగాణ నుండి పార్లమెంటుకు వెళ్లిన కిషన్ రెడ్డి బొగ్గు బ్లాక్ ల మంత్రిగా ఉండి తెలంగాణలోని మంచిర్యాల జిల్లాలోని శ్రావణ్ పల్లి బొగ్గు బ్లాక్ ను వేలం పాట పాడటం ఎంతవరకు సమంజసం అని విమర్శించారు. దేశంలోని అన్ని రంగాల కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని. కనీస పెన్షన్ 10000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శిలు. రమేష్, సూర్యవంశం రాము, జిల్లా నాయకులు ఊసన్న మన్యం బజార్ హమాలీ అధ్యక్షులు ఆంజనేయులు వెంకటేష్ పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపరాదు





### పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు అవగాహన

ఆత్మకూర్, ఆగస్టు 09 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్లో మద్యం సేవించి వాహనాలు నడపరాదని స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవర్లు డ్రైవింగ్ చేసేటప్పుడు తప్పనిసరిగా డ్రెస్ కోడ్ వేసుకోవాలని స్పీడ్ గా వెళ్లకుండా నిదానంగా వెళ్లాలని ఆటో డ్రైవర్లు ప్రజలను పరిమితికి మించి ఎక్కువ ఎక్కించుకోకూడదని ఆటోలకు కచ్చితంగా డాక్యుమెంట్స్ డ్రైవింగ్ లైసెన్స్ ఆర్ సి తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని ఆయన అన్నారు.

ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని పలు సూచన సలహాలు ఆయన తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ నరేందర్ పోలీస్ శాఖ సిబ్బంది,ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలి : ఎస్ఎఫ్ఐ

**- నేరేడుచర్ల టౌన్లో ఐటిఐ డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేయాలి**

**- ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి భాను వినోద్ కుమార్**




నేరేడుచర్ల, ఆగస్టు 09 (తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల లో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమస్యలను పరిష్కరించాలి పేద మధ్యతరగతి విద్యార్థులకు గరిడేపల్లి, నేరేడుచర్ల ,పాలకీడు మూడు మండలాల విద్యార్థులకు నేరేడుచర్ల టౌన్ లో ప్రభుత్వ ఐటిఐ, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్య అందనీ ద్రాక్ష లాగా మారింది. విద్యార్థులు దూర ప్రాంతాలు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నరు స్థానిక జూనియర్ కళాశాలలో 200 మంది విద్యార్థులు చదువుతున్నప్పటికీ కూడా విద్యార్థులు కనీస మౌలిక సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. తరగతి గదుల్లో ఫ్యాన్లు ,క్రీడ సామాగ్రి, లేక లైట్లు లేక విద్యార్థులు ఇబ్బంది పడతా ఉన్నారు కనీస త్రాగునీరు గూడ లేని పరిస్థితి ఉందన్నారు. అలాగే బాలురకు మరుగుదొడ్లు, టాయిలెట్ రూమ్లు లేక విద్యార్థులు ఇబ్బంది గురవుతున్నారు. అలాగే దూర ప్రాంతం, పల్లెటూర్ల నుంచి అనేకమంది విద్యార్థులలో ఈరోజు బస్సులో రావడం జరుగుతుంది. అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలి అలాగే సమయానికి అనుకూలంగా బస్సులు నడపాలన్నారు, రాష్ట్ర ప్రభుత్వ బలోపేతం చేస్తామని చెప్పి ఈరోజు విద్య పట్ల నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని చెప్పి వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు అభి, నేరేడుచర్ల టౌన్ కమిటీ సభ్యుడు సాయి వరుణ్ వినయ్, గోపి, స్వాతి తదితరులు పాల్గొన్నారు

## కోనో కార్పస్ చెట్లను తొలగించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి

### నేరేడుచర్ల ఎంపీడీవోకి వినతి



నేరేడుచర్ల, ఆగస్టు 09 (తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల మండల మరియు టౌన్ మరియు గ్రామలో రోడ్డు మార్గం ఇరువైపులా నాటినటువంటి కోనో కార్పస్ చెట్లను తొలగించాలని నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు వూట్కూరి భార్గవ్ సైదులు నేరేడుచర్ల ఎంపీడీవో సోమ సుందర్ రెడ్డికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోనో కార్పస్ చెట్లను అధిక సంఖ్యలో నాటడం వలన అవి ఆక్సిజన్ విడుదల చేయక ఈ చెట్టు ఉన్న ప్రాంతంలో ఆక్సిజన్ లెవెల్స్ పూర్తిగా తగ్గిపోయి విషవాయువుని విడుదల చేస్తుందని ఆయన అన్నారు. ఈ చెట్ల పై శాస్త్రవేత్తలు అనేక అధ్యయనాలు జరిపి ఈ చెట్లు మనుషుల మధ్య పెరగడం చాలా ప్రమాదకరమని వారు ధ్రువీకరించారని ఈ చెట్ల గాలి పీల్చడం వలన శ్వాస సంబంధమైన జబ్బులు వస్తాయని ఆయన అన్నారు. కోనో కార్పస్ మొక్కలు నాటిన మొక్కే నేడు మానై మహా వృక్షం అయిందని ఈ కోనో కార్పస్ వృక్షాల వల్ల తరచు వాయు కాలుష్యం ఏర్పడి సమాజానికి ప్రజలకు తీవ్ర నష్టాన్ని కలిగించుటయే కాక మనుషులకు చాలా ప్రాణాంతకరమైన వాయువును విడుదల చేస్తుందని ఆయన అన్నారు. కోనో కార్పస్ చెట్ల సమూహాన్ని గుర్తించి వాటిని తొలగించే మార్గం చేపట్టాలని నేరేడుచర్ల ఎంపీడీవో సోమ సుందర్ రెడ్డి కి వినతి పత్రంతో కోరారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పెదపంగా అజయ్ కుమార్, పెంచికల్ దిన్నె గ్రామ శాఖ నాయకులు నాయన సైదులు, ఎల్ల బోయిన మధు యమ గాని రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ జ్ఞానాన్ని అందించే నేస్తం పుస్తకం



### సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షులుపలుస శంకర్ గౌడ్

వనపర్తి నియోజకవర్గం, ఆగస్టు 09 (తీన్మార్ న్యూస్): ప్రపంచ జ్ఞానాన్ని అందించే ఉత్తమ నేస్తం పుస్తకం అని, సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు. సాహితీ కళా వేదిక ఆధ్వర్యంలో, గురువారం పుస్తక సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ, పుస్తకాలు మానవ జీవితానికి చక్కటి దిశా నిర్దేశం చేసే మార్గదర్శిగా ఆయన వివరించారు. విలువలతో కూడిన పుస్తకాలు ప్రజలకు అందుబాటులోకి రావాల్సిన అవసరం చాలా ఉందని అందుకే నిరుపయోగంగా ఇళ్లలో ఉంచుకున్న అలాంటి గ్రంథాలను తాము సేకరించి ప్రజకు చేరువ చేస్తున్నామని శంకర్ గౌడ్ తెలిపారు. పట్టణంలోని కేడీఆర్ నగర్ కు చెందిన సత్యనారాయణ గౌడ్ తనతో ఉన్న దాదాపు రెండు వందల గ్రంథాలను కళా వేదిక సభ్యులకు అందజేశారు. ఈనాటి కార్యక్రమంలో సాహితీ కళా వేదిక ప్రతినిధులు సూర చంద్ర శేఖర్, డి.రాములు, బైరోజు చంద్ర శేఖర్, బండారు శ్రీనివాస్, బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా బంద్

జవహర్ నగర్, ఆగస్టు 09 (తీన్మార్ ప్రతినిధి): 11కేవీ శివాజీనగర్ ఫీడర్లో చెట్ల కొమ్మలను కత్తిరించడం, విద్యుత్ లైన్ల మెయింటనెన్స్ పనుల కారణంగా విద్యుత్ సరఫరా నిలివేస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని శుక్రవారం ఏఈ ఎరన్న ఒక ప్రకటనలో తెలిపారు. సంతోష్నగర్, శివాజీనగర్, సుక్కమ్మకుంట, సుభద్రమ్మకాలనీ, మార్వాడిలైన్, విఘ్నేశ్వరకాలనీ, వీకే ఎన్లైవ్ ప్రాంతాల్లో ఉదయం 11గంటల నుంచి 12:30 వరకు విద్యుత్ నిలిపి వేస్తున్నామన్నారు.

## పల్లె దవాఖానను తనిఖీ చేసిన ఎమ్మెల్యే రేవురు ప్రకాశ్ రెడ్డి



నడికూడ, ఆగస్టు 09 (తీన్మార్ న్యూస్): హన్మకొండ జిల్లా నడికూడ మండలం చర్లపల్లి గ్రామంలో గల పల్లె దవాఖానను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోగులకు నాణ్యమైన వైద్యసేవలను అందించాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.దవాఖాన నిర్వహణకు సంబంధించిన రికార్డులు పరిశీలించారు. పల్లె దవాఖాన పరిసర ప్రాంతాలలో మొక్కలు నాటాలని అధికారులకు ఆదేశించారు.

## స్వచ్ఛదనం - పచ్చదనం అంతంతే..!

మల్హార్ రావు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. ఈ ప్రక్రియ కేవలం ఐదు రోజులకే పరిమితం కాకుండా నిరంతరం కొనసాగితేనే గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపడనుంది. ఈ కార్యక్రమం అమలు చెప్పుకోవడం వరకే బాగుంది. ఆచరణలో అది ఆశించినస్థాయిలో కనిపించడం లేదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి కార్యక్రమా లు ఏర్పాటు చేసినప్పుడు కొంతమేర పల్లెల్లో పారిశుద్ధ్యం మెరుగు పడుతుందనేది వాస్తవం. ఇంకాచాలా చోట్ల వ్యర్థాలు పేరుకు పోవడంతో ఆయా గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహణ అధ్వానంగా ఉంది.

**కొరవడిన ప్రజాభాగస్వామ్యం**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం కొరవడింది. ప్రభుత్వం ఈ కార్యక్రమానికి సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించకపోవడం ప్రధాన కారణమని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఐదు రోజులపాటు చేపట్టే కార్యక్రమాల ప్రణాళికలు సిద్ధం చేసుకుని, ఆ దిశగా ముందుకెళ్లేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. మొదటి రోజు మాత్రమే ప్రజలు భాగస్వాములయ్యారు. మిగిలిన రోజుల్లో సిబ్బందితో చేపడుతు న్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లోని మురుగు కాల్వల్లో వ్యర్థాలు తొలగించడం, వీధుల్లోని రోడ్ల వెంట ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడం, బావులు, తాగునీటి ట్యాంకుల్లో బ్లీచింగ్ పొడి చల్లడం, గోతుల్లో నీరు నిల్వ లేకుండా మట్టి పోయడం, వైద్య శిబిరాల ఏర్పాటు తదితర కార్యక్రమాలు సిబ్బంది చేత నిర్వహిస్తున్నారు. మండలంలోని తాడిచెర్ల, రుద్రారం, పెద్దతూండ్ల గ్రామాల్లో అంతర్గత రోడ్లపై,డ్రైనేజీల్లో చెత్తను తొలగించినప్పటికీ మళ్ళీ వ్యర్థాలు పేరుకుపోయాయి. దీంతో వార్డుల్లో అపరిశుభ్రంగా దర్శనమిస్తోంది. నాలుగు రోజులుగా స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం కొనసాగుతున్నా.. ఇక్కడి చెత్త తొలగించడం లేదని స్థానికులు చెబుతున్నారు. పరిసరాల్లో దుర్వాసన వ్యాపిస్తుందని, దోమల తీవ్రత ఎక్కువగా ఉందంటున్నారు.

# ఉత్తమ సేవలందించిన ఉమశంకర్

**బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఘన సన్మానం**



ఆత్మకూర్, ఆగస్టు 09 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం గుంటిపల్లి గ్రామంలో గత 9 సంవత్సరాలుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పని చేసిన వి.ఉమశంకర్ శుక్రవారం బదిలీపై వెళ్తున్న సందర్భంగా గ్రామ పెద్దలు పాఠశాల విద్యార్థులు మరియు తల్లిదండ్రుల ఆధ్వర్యంలో ఆయనకు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఉమ్మ శంకర్ పాఠశాలలో జాయిన్ అయినప్పుడు విద్యార్థుల సంఖ్య 45 ఉండేది శక్తి వాయించన లేకుండా శ్రమించేవారు బడి సంభయం తర్వాత కూడా సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించేవారు క్రమం తప్పకుండా తన పాఠశాల విద్యార్థులకు గురుకుల పాఠశాలలో సీట్లు సాధించే విధంగా గ్రామస్తుల్లో సర్కారు బడే నమ్మకం కల్పించే విధంగా తన అవిశ్రాంత కృషి ఫలితంగా ప్రైవేట్ పనులకు వెళ్లే విద్యార్థులను ఒక సైతం సర్కార్బడువైపు అడుగులు వేయించాడని తద్వార బడిలో విద్యార్థుల సంఖ్య 110 దాకా వచ్చిందని ఆయన చేసిన సేవలను వారు కొనియాడారు ఆయన ఇటీవలే బదిలీలో వెళుతున్న సందర్భంగా ఆయనకు తమ వంతుగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు అనంతరం పాఠశాల విద్యార్థులు కన్నీరు మున్నీరయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటన్న, ఉపాధ్యాయురాలు గౌతమి, సిఆర్పి సౌమ్య గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల మౌలిక ఏర్పాట్లపై ఆరా

**- గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు**

**- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



ఆత్మకూర్, ఆగస్టు 09 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక ఒకటో వార్డు ఖానాపూర్ గ్రామంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ స్థానిక మండల పరిషత్ పాఠశాలను ఆయన సందర్శించారు. అనంతరం ఆయన విద్యార్థులను పరీక్షించారు అమ్మ ఆదర్శ పాఠశాల మౌలిక వసతులు ఏర్పాటుపై అక్కడి అధికారులను ఆరా తీశారు. గడువులోగా అమ్మ ఆదర్శ పాఠశాల ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులకు ఆయన ఆదేశించారు. అనంతరం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఖానాపూర్ వార్డులో ప్రధాన రహదారి వైపు మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ వైపు ప్రతి ఒక్కరూ అడుగులు వేయాలని పచ్చని చెట్లు ప్రగతి మెట్లు అని ఆయన అన్నారు. వీరి వెంట స్థానిక తాసిల్దార్ రాజు, పురపాలక కమిషనర్ నాగరాజు, మున్సిపల్ చైర్మన్ గాయత్రి,వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి ,ఎం పి ఓ శ్రీరామ్ రెడ్డి, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, ఆయా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దుంపాయి కుంట ప్లాట్ల సమస్యలు పరిష్కరించాలి

**సిపిఎం ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కలెక్టర్కు వినతి**



అమరచింత, ఆగస్టు 09 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా అమరచింత పట్టణ కేంద్రంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం అధికారిక పర్యటనకు వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి విచ్చేశారు. ఈ సందర్భంగా అమరచింత పట్టణ కేంద్రంలోని దుంపాయికుంట ప్లాట్ల సమస్యలను పరిష్కరించాలని అమరచింత సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ సిపిఎం జిల్లా కార్యదర్శి జిఎస్ గోపి మండల నాయకులు ఆధ్వర్యంలో వినతిపత్రం జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1997లో దుంపాయి కుంటలో పేదలకు పట్టాలు పంపిణీ చేసి 27 సంవత్సరాలు గడిచినప్పటికీ పొజిషన్ చూపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు సిపిఎం ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాలుగా అక్కడే గుడిసెలు వేసుకొని నివాసం ఉంటూ పోరాటాలు నిర్వహిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. ఈ విషయంపై స్థానిక తహసిల్దార్ కు మరియు మున్సిపల్ కమిషనర్ కు ప్రస్తుత కలెక్టర్ దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లడం జరిగిందని అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారులను గుర్తించి కొత్త పట్టాలు ఇచ్చి పొజిషన్ వెంటనే చూపించాలని అక్కడ ఇందిరమ్మ ఇళ్ళను నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే,ప్రభుత్వ అధికారులు స్పందించని ఎడల సిపిఎం ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో పోరాటాలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

# ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**యువజన కాంగ్రెస్ జెండాను ఎగరేసిన జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు**

**కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ధనసరి సూర్య**



ములుగు, ఆగస్టు 09 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా కేంద్రంలోని మహాత్మ గాంధీ విగ్రహం వద్ద జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ రవిచందర్ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ 64 ఆవిర్భవ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క కుమారుడు యువ నేత రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రెటరీ ధనసరి సూర్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఇండియన్ యూత్ కాంగ్రెస్ అనేది ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం భారత యువజన కాంగ్రెస్ 1947లో భారతదేశ విభజన అనంతరం 1960 యువజన కాంగ్రెస్ ఏర్పాటు చేయడం జరిగింది. దీనికి కారణం దివంగత ప్రధానమంత్రి ఐరన్ లేడీ ఆఫ్ ఇండియా శ్రీమతి ఇందిరా గాంధీ పార్టీ యొక్క ఫ్రంటల్ సంస్థగా స్థాపించడం ద్వారా దేశ ప్రజలకు సామాజిక సేవ చేయాలనే లక్ష్యంతో యువజన కాంగ్రెస్ ను ఏర్పాటు చేయడం జరిగింది. మొదట ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ప్రియా రంజాన్ దస్మున్సి నియమించారు ఆమె సేవ ను గుర్తించి పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిగా తీసుకున్నారు అదేవిధంగా నారాయన్ దత్ తీవరీ మొదటి రాష్ట్రపతిగా, జీతిన్ ప్రసాద్ లు కూడా ఆల్ ఇండియా యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా పనిచేశారు. 1970 లో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా సంజయ్ గాంధీ నాయకత్వంలో చెట్ల పెంపకం, గృహహింస మరియు వరకట్న వేధింపులకు వ్యతిరేకంగా పోరాడింది, సంజయ్ గాంధీ మరణానంతరం మాజీ ప్రధానమంత్రి దివంగత స్వర్గీయ రాజీవ్ గాంధీ కూడా అధ్యక్షులుగా చేశారు. అదేవిధంగా భావి భారత ప్రధాని మన నాయకుడు రాహుల్ గాంధీ కూడా ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా చేసి దిశా నిర్దేశం చేశారు. ప్రస్తుతం ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా బివి శ్రీనివాస్ కొనసాగుతున్నారు. ఎందరో మహామహులు యువజన కాంగ్రెస్ నుండే ప్రజలకు సేవ చేశారు. ప్రతి ఒక్క యువజన కాంగ్రెస్ సోదరుడు కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి ప్రజా సమస్యలపై పరిష్కారం అయ్యే విధంగా ప్రతి ఒక్క సోదరుడు కూడా కష్టపడాలని కోరుతూన్నాను అని తెలియజేశారు. అనంతరం ములుగు జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బానోతు రవిచందర్ 64 యువజన కాంగ్రెస్ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా యువజన కాంగ్రెస్ జెండా ను ఆవిష్కరణ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రెటరీ అభ్యర్థి అశ్విన్ రాథోడ్, యూత్ కాంగ్రెస్ ములుగు జిల్లా అధ్యక్షుల అభ్యర్థి ఇస్సార్ ఖాన్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుల అభ్యర్థి మారం సుమన్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి వంశీ, జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి నేపాల్ రావు, మరియు అన్ని మండలాల అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ సోదరులు తదితరులు హాజరయ్యారు.

# వాలీబాల్ టోర్నమెంట్ లో కన్నాయిగూడెం టీమ్ విజయం

**- యాంటీ డ్రగ్ క్యాంపెయిన్లో భాగంగా వాలీబాల్ పోటీలు**

**- ములుగు పోలీసుల ఆధ్వర్యంలో కార్యక్రమం పోటీలో పాల్గొన్న 14 టీమ్స్**



ములుగు, ఆగస్టు 09 (తీన్మార్ న్యూస్): ములుగు ఎస్పీ ఆదేశాల మేరకు యాంటీ డ్రగ్ క్యాంపెయిన్లో భాగంగా శుక్రవారం ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలతో వాలీబాల్ పోటీలను బండారుపల్లి నందు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓఎస్డి ములుగు మహేష్ గీతే ఐపీఎస్ హాజరై టోర్నమెంట్ కు ముందు క్రీడాకారులు మరియు యువతతో డ్రగ్స్ నిర్ములిద్దాం -డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం అనే పోస్టర్ని ఆవిష్కరించారు. అనంతరం ఓఎస్డి మరియు డీఎస్పీ ములుగు ఉపన్యాసం ఇవ్వడం జరిగింది. అనంతరం ఓఎస్డి అట్టి పోటీలు ప్రారంభించారు. ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటివంటి వివిధ గ్రామాల నుండి 14 టీమ్స్ పాల్గొనడం జరిగింది. మొత్తం 13 మ్యాచ్ లు ఆడగా అంకన్నగూడెం మరియు కన్నాయిగూడెం కి చెందిన టీమ్ లు ఫైనల్స్ కు చేరుకున్నాయి. ఫైనల్ మ్యాచ్ లో కన్నాయిగూడెం మరియు అంకన్నగూడెం పోటీపడగ హోరాహోరీ పోరులో కన్నాయిగూడెం టీమ్ విజయం సాధించింది. విజయం సాధించిన టీంకు మొదటి బహుమతిగా 5000 రూపాయల నగదు మరియు మెమెంటో, రెండవ బహుమతి సాధించిన టీం కు 2000 రూపాయల నగదు మరియు మెమెంటో, ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్లేయర్ కు 500 రూపాయల నగదు మరియు మెమెంటో లను ములుగు పోలీస్ ల తరుపునుండి అందివ్వడం జరిగింది. యువత యొక్క దృష్టి చెడు అలవాట్లు, మదకద్రవ్యలు వైపు వెళ్లకుండా వారికీ శరీరక దృఢత్వం మరియు మానసిక ఉల్లాసం కలిగించే క్రీడల వైపు మలచాలానే సద్దుదేశంతో ఈ టోర్నీలు నిర్వహిస్తునామని తెలుపుతూ యువత డ్రగ్స్ బారిన పడకుండా ఉండలని, రోడ్లపైన వేగంగా వాహనాలు నడుప కుండా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓఎస్డి ములుగు మహేష్ గీతే ఐపీఎస్, డిఎస్పీ ములుగు రవీందర్, సీఐ ములుగు శంకర్, టీజిఆర్ఎస్ జేసీ బాయ్స్ ప్రిన్సిపాల్ అమృత్ రెడ్డి, టీజీఆర్ఎస్ జేసీ బాయ్స్ పీజీటీ ఆంగ్లం -రంజిత్, ఎస్హెచ్ఓ ములుగు సీహెచ్ వెంకటేశ్వరరావు, ఎస్ఐ -2 ములుగు రామకృష్ణ, పోలీస్ సిబ్బంది మరియు పాల్గొన్న టీమ్ ల పీడిలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా చెట్లు నాటిన మున్సిపల్ చైర్మన్



పరకాల, ఆగస్టు 09 (తీన్మార్ న్యూస్): శుక్రవారం పరకాల మున్సిపల్ లోని పరకాల బస్సు డిపో దగ్గర హుజురాబాద్ రోడ్డుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా చెట్లు నాటిన పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవ మనుగడకు వృక్షాల అవసరమని ప్రతి ఒక్కరు చెట్లను పెంచాలని ప్రతి ఇంటిలోన ఖాళీ స్థలంలో చెట్లు నాటాలి ఈ చెట్లు నాటడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయ పాల్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్స్ నల్లెల్ల జ్యోతి అనిల్ కుమార్, బెజ్జంకి పూర్ణ చారి మడికొండ సంపత్ కుమార్, ఒంటేరు సారయ్య, పసుల లావణ్య రమేష్, ఏకు రాజు, పరకాల సిఐ క్రాంతి కుమార్, మున్సిపల్ అధికారులు ఆర్ఓ రఘు, ఏఈ రంజిత్ ఈఈ రోహిత్ కుమార్ ఎస్ఎం సతీష్, వార్డ్ ఆఫీసర్ మొగిలి, బుచ్చిరాజం, బిల్ కలెక్టర్ తిరుపతి, శ్రీనివాస్, కృష్ణంరాజు, ఆర్ పి అమరావతి, సుజాత, ఆశ వర్కర్ శైలజ మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాతావరణ కాలుష్య నివారణకు మొక్కలను నాటాలి

**పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి**



వరంగల్, ఆగస్టు 09 (తీన్మార్ న్యూస్): స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వరంగల్ మహా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో వన మహోత్సవంలో జి డబ్ల్యూ ఎంసి పరిధిలోని 15వ డివిజన్ రెడ్డిపాలెం రుద్రమదేవి కూడలి వద్ద పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జి డబ్ల్యూ ఎంసి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా అటవీ శాఖ అధికారి అనూజ్ అగర్వాల్, ప్రజా ప్రతినిధులు, ప్రజలు మహిళలు విద్యార్థులతో కలిసి సామూహిక మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించే బాధ్యత తీసుకొని భవిష్యత్ తరాలకు మంచి వాతావరణాన్ని అందించాలన్నారు. వాతావరణ సమతుల్యాన్ని కాపాడేందుకు విరివిగా చెట్లను పెంచాలని అన్నారు. వరంగల్ మహా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ పరిధిలో 11 లక్షల మొక్కలు నాటేలా కార్యాచరణ రూపొందించి అమలు చేస్తున్నామని, ఈరోజు ఆరు ప్రదేశాలలో సామూహికంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టిన్నట్లు తెలిపారు.



మొక్కలు నాటే కార్యక్రమం తో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని నిరంతర ప్రక్రియగా అలవాటు చేసుకుని ఇండ్లను పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని దోమల నివారణతో పాటుగా ఆరోగ్యవంతంగా ఉండాలని కోరారు. మొక్కలు కాపాడే బాధ్యత కేవలం అధికారులదే కాదని ప్రతి ఒక్కరూ తప్పనిసరి విధులలో మొక్కలు కాపాడడం కూడా ఒక భాగం అని పేర్కొన్నారు. ఎక్కువ ఉన్నచోట సమృద్ధిగా వర్షాపాత నమోదు అవుతుందని, వ్యవసాయానికి అనుకూలంగా ఉంటుందని, అన్నారు. వాతావరణం ఆహ్లాదకరంగా ఉండటానికి ప్రధాన కారణం పచ్చదనమే అని, దానితోపాటు నివసించే ప్రదేశాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే ప్రజలు ఎలాంటి అనారోగ్యాలకు గురికారని కలెక్టర్ తెలిపారు.

# ఆశా వర్కర్ ను అసభ్య పదజాలంతో దూషించడం సరికాదు



**ఆశ కార్యకర్తలు నిరసన**

**అధికారిని సస్పెండ్ చేయాలి**

**సిఐటియు మండల కన్వీనర్ డిమాండ్**

నేరేడుచర్ల, ఆగస్టు 09 (తీన్మార్ న్యూస్): నేరేడు చర్ల పట్టణ కేంద్రంలోని సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి యు పి హెచ్ హాస్పిటల్ లోని జరిగిన ఆశాల మీటింగ్లో హాస్పిటల్ సూపర్వైజర్ మధు సమ్మక్క అనే ఆశ వర్కర్ ను అసభ్యకరంగా దుర్భాషలాడిన సంఘటనకు నిరసనగా నేరేడుచర్ల పట్టణ కేంద్రంలో ధర్నా చేపట్టినట్టు తెలిపారు. ఆశా సమ్మక్క పట్ల దుర్భాషలాడిన సదరు మధు అనే అధికారి ని వెంటనే సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశాలు కూడా మనుషు లేనని కరోనా సమయంలో వారు చూపిన తెగువవారి త్యాగం మరచి పోరాదని వారు మనుషులేరని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశాలు తులసి, మంజుల, ధనలక్ష్మి, స్వప్న, లక్ష్మీ, విజయ రాణి, జ్యోతి, సుకన్య, సునీత, యశోద ,రజిత ,స్వర్ణ తదితరులు పాల్గొన్నారు

# తండ్రి జ్ఞాపకార్థంగా గోత్తికోయలకు దోమ తెరలు, దుస్తులు పంపిణి

### కాంగ్రెస్ జిల్లా నాయకుడు కూరెళ్ళ రామాచారి

వెంకటాపూర్, ఆగస్టు 09 (తీన్మార్ న్యూస్): ఆధునిక ప్రపంచంలో అనాదిగా అడవులను ఆధారం చేసుకొని కొండకోనల్లో నివసించే ఆదివాసీల జీవనం విభిన్న సంస్కృతి, సంప్రదాయమని కాంగ్రెస్ జిల్లా నాయకుడు కూరేళ్ల రామాచారి అన్నారు. శుక్రవారం తన తండ్రి కూరెళ్ల లక్ష్మయ్య 9వ వర్ధంతితో పాటు ఆదివాసీ దినోత్సవం కావటంతో లింగాపూర్ పరిధి నందిపాడు గోత్తికోయా కుటుంబాలకు ఆయన జ్ఞాపకరంగా దోమ తెరలు, బ్యాగులు, దుస్తులు అందించారు. ఈ సందర్భంగా రామాచారి మాట్లాడుతూ తన తండ్రి జ్ఞాపకార్ధంగా ప్రతి వర్ధంతికి ఏదో ఒక కార్యక్రమం చేస్తున్నామని, తన తండ్రి జ్ఞాపకార్ధంగా గోత్తికోయాలకు దోమ తెరలు, బ్యాగులు, దుస్తులు అందించడం సంతోషంగా ఉందని రామాచారి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మేడారం ట్రస్టు బోర్డు డైరెక్టర్ కూరేళ్ళ రజిత, కూరేళ్ళ రాజయ్య,



సాంబయ్య, రాఘవేంద్ర చారి, కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికలకు సన్నద్ధం కావాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్

ములుగు, ఆగస్టు 09 (తీన్మార్ న్యూస్): రాబోవు గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఓ లు, గ్రామ పంచాయితిల సెక్రటరీలు, ఈ - పంచాయతీ ఆపరేటర్లకు గ్రామపంచాయతీ ఎన్నికలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీలలో ఓటరు జాబితాను రూపొందించడం పట్ల ఎన్నికలు నిర్వహించే అధికారులకు పూర్తి అవగాహన కలిగి ఉ ండాలన్నారు. గత పార్లమెంటు ఎన్నికల్లో రూపొందించిన ఓటరు జాబితా ఆధారంగా గ్రామపంచాయతీ ఓటర్ లిస్టు తయారు చేయడం జరుగుతుందని, ఎన్నికల సంఘం అధికారిక వెబ్ సైట్ టి - పోల్ లో గ్రామపంచాయతీ ఓటర్ జాబితా నుండి వార్డుల వారిగా మ్యాపింగ్ చేయాలని సూచించారు. ఎన్నికలు విధులు నిర్వహించనున్న ప్రతి ఒక్కరు ఎలెక్షన్ పనులను నిబద్ధతతో, ప్రణాళిక బద్ధంగా చేసేందుకు పూర్తి అవగాహన పెంపొందించు కోవాలని, ఎట్టి పరిస్థితులలో




పొరపాట్లు జరగకుండా టీ-పోల్ లో ఓటర్ లిస్ట్ మెర్జింగ్ జాగ్రత్తగా చేయాలనీ, నిర్లక్ష్యం వహిస్తే పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ, జిల్లా పంచాయతీ అధికారి సంపత్ రావు, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఓ లు, గ్రామ పంచాయతీల కార్యదర్శిలు ఈ - పంచాయతీ ఆపరేటర్ లు పాల్గొన్నారు.

# నాణ్యమైన విలువలతో కూడిన పరిశోధనలు కొనసాగించాలి

### ప్రభుత్వ పాలనా విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ వి.శోభ

హన్మకొండ కేయు, ఆగస్టు 09 (తీన్మార్ న్యూస్): శుక్రవారం కాకతీయ విశ్వవిద్యాలయంలోని ప్రభుత్వ పాలన మరియు మానవ వనరుల విభాగం ఆధ్వర్యంలో ప్రభుత్వ పాలన మరియు మానవ వనరుల విభాగం పరిశోధక విద్యార్థుల ప్రయోజనార్ధం విభాగం అధిపతి ప్రొఫెసర్ పెదమళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పీహెచ్. డి విద్యార్థులకు ఐదు రోజుల గేస్ట్ లెక్చర్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం చివరి రోజులో ముగింపు సమావేశంలో భాగంగా ప్రభుత్వ పాలన రిటైర్డ్ ప్రొఫెసర్ వి.శోభ ముఖ్య అధితిగా హాజరై "శాంప్లింగ్ టెక్నీక్స్" అనే అంశం పై మాట్లాడుతూ పరిశోధక విద్యార్థులకు పలు సూచనలు సలహాలు చేశారు. సామాజిక శాస్త్ర పరిశోధనలు విలువలతో కూడిన నాణ్యమైన పరిశోదనలు కొనసాగించాలని పరిశోదక విద్యార్థులు సామాజిక సమస్యలను అధ్యయనం చేయు సందర్భంలో పరిశోదక అంశం ఎంపిక, లక్ష్యంతో పాటు పరిశోధన ప్రాధమిక ఉ దేశ్యాలు సార్వత్రిక ఆచరణకు ఉ పయోగకరమైన సూత్రాలను ఆవిష్కరిచడం మరియు అధ్యయనం చేయవలిసిన జనం ఎక్కువగా వున్నపుడు శాంప్లింగ్ పద్ధతి వలన కొన్ని అంశాలని సూత్రికరించడం సాధ్యమవుతుందని తెలియజేశారు. శాంప్లింగ్ పద్ధతి వలన తక్కువ సమయంలో తక్కువ ఖర్చుతో కచ్చితమైన పరిశోధన పూర్తి చేయడానికి వీలవుతుందని దీనితో పరిశోదనలో కావలిసిన స్థిరత్వం విలువ ఏర్పడుతాయని తెలియజేశారు. అధ్యయనం





చేయవలిసిన అంశాలు ఎక్కువగా వున్నపుడు సమయాన్ని శక్తిని సరిగా ఉపయోగించడంలో కచ్చితమైన ఫలితానివ్వడానికి విస్తృత స్థాయిలో తప్పు లేకుండా పరిశోదించడానికి పన్నె%శీ%డు శాంప్లింగ్ పద్ధతుల వలన ఇది సాధ్యమవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్, ప్రొఫెసర్ తోట సత్యనారాయణ "సామాజిక శాస్త్రల పరిశోధన సమస్యలు సవాళు " అనే అంశం పై మాట్లాడుతూ పరిశోధకులు భావనాత్మకమైనటువంటి పరిశోధనను నిర్వహించడమే ప్రధాన సమస్య అని శాస్త్రియ సామాజిక యధార్త, విలువలతో కూడిన పరిశోధన జరగాలని ప్రభుత్వాలు కూడా పరిశోధనకవసరమైన సరైన నిధులు సమాకూర్చాలని పరిశోదనలో నాణ్యత సాంకేతికత అంశాలపై పరిశోదకులు కచ్చితంగా దృష్టిసారించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాలనా సీనియర్ ప్రొఫెసర్ మరియు చైర్మన్ బోర్డు అఫ్ స్టడీస్ ప్రొఫెసర్ తోపుచర్ల యాదగిరిరావు, విభాగం అధ్యాపకులు, డాక్టర్ ఆకుతోట శ్రీనివాసులు, డాక్టర్ చీకటి శ్రీను, డాక్టర్ బుర్రి ఉమా శంకర్ పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆదివాసీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి

### జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్

### గిరిజన చట్టాలను కచ్చితంగా అమలు చేస్తాం

### గిరిజనులు తమ సాంప్రదాయాలను కాపాడుకోవాలి

### ఆదివాసీలు ఉన్నత లక్ష్యం సాధించే దిశగా ముందుకు సాగాలి



ఏటూరు నాగారం, ఆగస్టు 09 (తీన్మార్ న్యూస్): ఆదివాసీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నా మని, గిరిజన చట్టాలను కచ్చితంగా అమలు చేస్తా మని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అన్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్స వము సందర్భంగా శుక్రవారం ఐటిడిఏ ఏటూరు నాగారం కార్యాలయ ఆవరణంలో జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్, ఐటిడిఏ పి.ఓ. చిత్రా మిశ్రా, ఏ ఎస్ పి శివం ఉ పాద్యాయ లతో కలసి శ్రీ కొమరం భీమ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ముందుగా ఏటూరు నాగారంలోని బస్టాండు నుండి ఐటిడిఏ వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ కార్యాలయంలోని కొమురం భీం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గిరిజన భవన్ లో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలను కలెక్టర్ ఐటీడీఏ పిఓ చిత్ర మిశ్రాతొ కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా అదివాసులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆదివాసులు అంటేనే మానవత్వం అని, తాను చదువుకున్న సమయంలో ఆదివాసి చట్టాలు గూర్చి పూర్తిగా తెలుసుకోవడం జరిగిందని అన్నారు. గిరిజనులు తమ సాంప్రదాయాలను కాపాడుకుంటూ గిరిజన చట్టాలపై అవగాహన కల్పించుకోవాలని సూచించారు. గిరిజనులు అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థను ఏర్పాటు చేసిందని దీని ద్వారా గిరిజనులకు అందవలసిన పథకాలను అర్హులైన వారికి అందించడం జరుగుతుందని వివరించారు. వంద శాతం అన్ని పథకాలను అమలు చేస్తున్నామని,





గిరిజన యువతి యువకులలో నైపుణ్యం పెంపొందించుకోవడానికి ప్రత్యేక శిక్షణ తరగతులు ఏర్పాటు చేశామని, రానున్న రోజులలో ఆదివాసి గిరిజనుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా మాట్లాడుతూ తాను బాధ్యతలు చేపట్టిన అనంతరం ఐటిడిఏ పరిధిలోని అన్ని ఆదివాసి గిరిజన గ్రామాలను సందర్శించి ఆయా ప్రాంతాల్లోని వారి సమస్యలను తెలుసుకోవడం జరిగిందని, గిరిజనులు పరిష్కరించడానికి కృషి చేస్తున్న అని అన్నారు. రానున్న నెల రోజుల కాలంలో ఐటీడీఏ జనరల్ బాడీ సమావేశం నిర్వహించడానికి చర్యలు తీసుకుంటున్నామని, తాము చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆదివాసి గిరిజనులు సహకరిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. ఐటిడిఏ అధికారులు సిబ్బంది తనకు పూర్తిస్థాయిలో సహకరిస్తున్నారని తెలిపారు. ఏ ఎస్ పి శివం ఉపాద్యాయ మాట్లాడుతు మీ అందరికీ న్యాయం చేయడానికి ఏదైనా సమస్య ఉంటే మీ అందరూ వెంటనే పోలీస్ లకు సంప్రదించ వచ్చని, లేదా పోలీస్ స్టేషన్ కు నేరుగా వచ్చి కలిసిన చో నేను కచ్చితంగా న్యాయం చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు చేసిన ఆదివాసి నృత్యం అందరికీ ఆకట్టు కున్నాయి. వేదిక పై కలెక్టర్, పి. ఓ. విద్యార్థిని లతో కలసి నృత్యం చేశారు. నాయకపోడు ఆదివాసి సంప్రదాయాల తొ లక్ష్మి దేవరాయ వేదిక ఆసిన్నమైనది. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కే. సత్యా పాల్ రెడ్డి, ఆదివాస సంఘ నాయకులు పట్నం ఉపేందర్, పొడం బాబు, చింత కృష్ణ, పులస బాలు, మైపతి సంతోష్, పోడి రత్నం, గొప్ప వీరయ్య, ఈ ఈ వీరభద్రమ్, డి. డి. పోచం, ఎస్ ఓ రాజ్ కుమార్, ఎంపి డి ఓ లు, తహసీల్దార్లు, పీసా కోఆర్డినేటర్ ప్రభాకర్, మహిళలు, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీల సత్యాగ్రహ దీక్షకు తరలిరండి

### మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

హన్మకొండ, ఆగస్టు 09 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ లోని ఇందిరపార్క్ వద్ద శనివారం రోజున నిర్వహించనున్న బీసీల సత్యాగ్రహ దీక్షకు బీసీలు పెద్ద ఎత్తున తరలి రావాలని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ కోరారు. "జాతీయ ఓబీసీ ప్రజా సంఘాల జేఏసీ"ఆధ్వర్యంలో హనుమకొండ లో బీసీ నాయకుల ముఖ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా దాస్యం వినయ్ భాస్కర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ బీసీల కుల జన గణన, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం కలిసి పోరాడదామని పిలుపునిచ్చారు. దానిలో భాగంగా రేపు అనగా ఆగస్టు10,2024 ఉ దయం 10 గంటలకు హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే బీసీల సత్యాగ్రహ దీక్షకు మద్దతు తెలుపుతూ, బీసీ సంఘాల నాయకులు, వివిధ బీసీ కుల సంఘ నాయకులు, బీసీలు పెద్ద సంఖ్యలో



పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ హక్కుల కోసం పోరాడాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, చెన్నం మధు, బీసీ నాయకులు పులి రజినీకాంత్, తాడిశెట్టి క్రాంతికుమార్, బుద్దె వెంకన్న, తాళ్లపెల్లి జనార్ధన్ గౌడ్, శరత్ చంద్ర, గొల్లపెల్లి వీరస్వామి, గంద్రకోట రాకేష్ యాదవ్, పబ్బోజు శ్రీకాంతాచారి, కొక్కిస్ సతీష్, రాకేష్, నరేందర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# నేరేడుచర్లలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం





నేరేడుచర్ల, ఆగష్టు 09 (తీన్మార్ న్యూస్): పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని 8 వార్డులో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. పాత నేరేడుచర్ల శాంతినగర్ బొట్టువానికుంట రామాపురం కోట్లగడ్డ గ్రామాల్లో వీధి వీధి తిరుగుతూ ఇండ్లలో నిల్వ ఉన్న మురుగు నీటిని తొలగించాలని పాత్రలలో నిల్వ ఉన్న నీరును పారిపోయారని అట్లా చెయ్యకపోతే ఆ మురుగు నీళ్లలో పాత్రల్లో దోమలు గుడ్లు పెట్టి దోమలు వ్యాప్తి చెంది ఆ దోమలు కుట్టుటవలన మలేరియా టైఫాయిడ్ డెంగు జ్వరాల బారిన ప్రజలు పడతారని వార్డు ఆఫీసర్ ఎస్ కే నజీర్ అన్నారు. దోమ లను పుట్టకుండా కుట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పరిసర ప్రాంతా లనుశుభ్రంగా ఉంచుకోవాలని స్వచ్ఛదనం పరిశుభ్రతను కాపాడు కోవా లని ప్రస్తుత వర్షా కాలంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకుని తమ యొక్క ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్పి శివలక్ష్మి కొదమ గుండ్ల నగేష్,ఆవుల రాములు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు

### స్వచ్ఛదనం - పచ్చదనంలో మొక్కలు నాటే కార్యక్రమం

ఆత్మకూర్, ఆగస్టు 09 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం మూలమల గ్రామంలో స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రధాన రహదారి వైపు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మూలమల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని ప్రతి ఒక్కరు తమ వంతు కృషిగా మొక్కలు నాటాలని వాటిని సంరక్షించాలని ఆయన అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మూలమల గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఆత్మకూరు మండల తహసిల్దార్ రాజు,ఆర్ ఐ జయమ్మ, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ



నాయకులు యుగంధర్ రెడ్డి,సైక సహదేవ్, ఆనంద్ గౌడ్, గ్రామ పెద్దలు గడ్డం భీమన్న, టెక్నికల్ అసిస్టెంట్ నాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ అరుణ, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# బహుజన స్టూడెంట్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

### ఉమ్మడి జిల్లా అధ్యక్షునిగా మంద సురేష్



హన్మకొండ, ఆగస్టు 09 (తీన్మార్ న్యూస్): హన్మకొండ జిల్లాలో బహుజన స్టూడెంట్ యూనియన్ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా మంద సురేష్ ను ఎన్నుకున్నట్టు రాష్ట్ర కన్వీనర్ మంద శశి కుమార్ పిలుపునిచ్చారు. అనంతరం సురేష్ మాట్లాడుతూ గతంలో డివైఎఫ్ఐగా 10 సంవత్సరాలు విద్యార్థి నిరుద్యోగ ల ప్రతి సమస్యలపై కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాలపై పోరాటాలు చేస్తూ విద్యార్థులకు న్యాయం చేకూర్చే విధంగా పోరాటాలు కోన సాగించడం జరిగింది. కావున అనవారినా వర్గాల కోసం పేద విద్యార్థులకు చదువులో 25శాతం ఉచిత చదువు విద్య అమలు చేకూర్చేందుకు అదికి ఫీజుల నియంత్రణ పైన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు విద్యార్థులకు ప్రతి సమస్య పైన న్యాయం చేకూర్చాలని బహుజనవాదం ఎత్తడం జరిగింది. కావున నన్ను నూతనంగా ఎన్నుకున్నటువంటి రాష్ట్ర కమిటీ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన మంద సురేష్.

# ర్యాగింగ్ తో ఇబ్బందులకు గురిచేయొద్దు

### పెబ్బేరు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి



పెబ్బేరు, ఆగస్టు 09 (తీన్మార్ న్యూస్): స్టూడెంట్స్ ను ర్యాగింగ్ పేరుతో ఇబ్బందులకు గురి చేయొద్దని ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి సూచించారు.శుక్రవారం కలం నిఘా న్యూస్ మీడియాతో మాట్లాడుతూ ర్యాగింగ్ చేయడం నేరమని, స్టూడెంట్స్ సీనియర్స్, జూనియర్స్ తేడాలేకుండా కలిసి విద్యనభ్యసించాలన్నారు. ర్యాగింగ్ కేసుల్లో ఇరుక్కుంటే భవిష్యత్ కోల్పోతారని హెచ్చరించారు. ర్యాగింగ్ కు పాల్పడే వారి వివరాలను డయల్ 100 కు తెలియజేసి సాయం పొందవచ్చన్నారు. అన్ని విద్యాసంస్థల్లో యాంటీ ర్యాగింగ్ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు.షీ టీం బృందాలు పాఠశాలలు కళాశాలలతో పాటు మహిళా సమైక్య గ్రూపులతో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాయని చెప్పారు. మహిళలు ఆపద సమయంలో డయల్ 100,కు ఫోన్ చేయాలని సూచించారు

# ఏఈఈ జాబ్ సాధించిన విశ్వనాథ్ యాదవ్ కు సన్మానం

### డా. జి.ఆదిత్య రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం



వనపర్తి నియోజకవర్గం, ఆగస్టు 09 (తీన్మార్ న్యూస్): పెద్దమందడి మండలం మోజర్ల గ్రామానికి చెందిన వెంకట్ రాములు అంజనమ్మల రెండో కుమారుడు విశ్వనాథ్ యాదవ్ ఆగస్టు రెండున తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ఏఈఈ ఫలితాలలో విశ్వనాథ్ యాదవ్ ఏఈఈ జాబ్ సాధించడం జరిగింది. ఇట్టి విషయం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న వనపర్తి నియోజకవర్గ యువ నాయకుడు, ఏఐపిసి కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి, విశ్వనాథ్ యాదవ్ ను పూల బొకే ఇచ్చి శాలువాతో సన్మానించడం జరిగింది. విశ్వనాథ్ యాదవ్ పేదరికంలో చదువును ఇష్టపడి చదివి ఏఈ ఈ జాబ్ సాధించడం వాళ్ల కుటుంబానికి మోజర్ల గ్రామానికి శుభపరిణామం అని తెలిపారు. అలాగే మోజర్ల గ్రామ అభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు, సూచనలు ఇవ్వాలని విశ్వనాథ్ యాదవ్ కు సూచించడం జరిగింది. ఉద్యోగంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. అభినందించిన వాళ్లు పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సి.పెంటన్న యాదవ్ పెద్దమందడి సింగల్ విండో మాజీ అధ్యక్షుడు ఐ, సత్య రెడ్డి మోజర్ల గ్రామ మాజీ సర్పంచ్ మార్చ నాగరాజు మాజీ సర్పంచ్, వనపర్తి జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి గట్టు మన్యం . పెద్దమందడి మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గట్టు దయాకర్. మద్దిగట్ల బుచ్చి లింగం. మండల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు. మద్దిగట్ల మాజీ సర్పంచ్ చెన్నకేశవులు. బిఎల్ఎ శివరాజ్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెరుకు నాగరాజు. ఆడం రాములు యాదవ్. బిఎల్ఎ మల్లీశ్వర్ యాదవ్. విష్ణు. తిరుపతి.రవీందర్. కురుమూర్తి. విజయ్ యాదవ్. పర్వతాల్ యాదవ్. కురుమూర్తి యాదవ్. గట్టు విజయ్ భాస్కర్. అజయ్. గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన జూనియర్ కబడ్డీ టోర్నమెంట్

### శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర జాతర నాగుల పంచమి సందర్భంగా కబడ్డీ టోర్నమెంట్ ని ప్రారంభించిన కేశం నాగరాజ్ గౌడ్



ఆత్మకూర్, ఆగస్టు 09 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా అమరచింత మండలం చంద్రఘాట్ గ్రామంలో గుట్టపై వెలసిన శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి జాతర నాగుల పంచమి సందర్భంగా జూనియర్ కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కబడ్డీ టోర్నమెంట్ను టిపిసిసి అధికార ప్రతినిధి కల్లుగీత డిపార్ట్మెంట్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ రిబ్బన్ కట్ చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని ఆయన అన్నారు అనంతరం క్రీడాకారులతో కలిసి ఆయన కబడ్డీ క్రీడను ఆడారు. కబడ్డీ టోర్నమెంట్ రెండు రోజులు కొనసాగుతాయని క్రీడా నిర్వాహకులు తెలిపారు అనంతరం చంద్రగట్టు గట్టుపై శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రభాకర్, రవి, శివారెడ్డి, నల్లారెడ్డి ,శేఖర్ రెడ్డి, శంకర్, తమ్మి రెడ్డి, సుధాకర్ రెడ్డి, భీమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాలక మండలి ఆమోదం మేరకే అభివృద్ధి పనులు జరగాలి

### - రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలి
### - పాలక మండలి, అధికారుల సమావేశంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



వనపర్తి నియోజకవర్గ, ఆగస్టు 09 (తీన్మార్ న్యూస్): వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో నూతనంగా ఏర్పడిన పాలకమండలి ఆమోదం మేరకు అభివృద్ధి పనులు అన్నీ కూడా జరగాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వ్యవసాయ మార్కెట్ యార్డు అధికారులను ఆదేశించారు. శుక్రవారం చిట్యాల సమీపంలోని నూతన వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ చైర్మన్ బి.శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ కొత్తకాపు రామకృష్ణారెడ్డి అధ్యక్షతన పాలకమండలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పాలక మండలికి , అధికారులకు పలు సూచనలు చేశారు. మార్కెట్ యార్డులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని మద్ధతు ధర తో పాటు ఎలాంటి అవకతవకలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జీరో దందాను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. గత ఏడాది కాలంగా మార్కెట్ యార్డులో చేపట్టిన అభివృద్ధి పనుల నివేదికలు తనకు ఇవ్వాలని మార్కెట్ యార్డు ఆదాయ, ఖర్చు వివరాలు ఇవ్వాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. కమిషన్ ఏజెంట్ల కోసం కేటాయించిన ప్లాట్ల వివరాలను ఇవ్వాలన్నారు. పంటలు చేతికి వచ్చే సమయం ఆసన్నమైందని , వచ్చే సెప్టెంబర్ మాసం మొదటివారంలో నిర్వహించే రివ్యూ సమావేశానికి వ్యవసాయ శాఖ, రైతు అనుబంధ శాఖల అధికారులందరూ హాజరు కావాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి లక్ష్మయ్య తో పాటు మార్కెట్ యార్డు డైరెక్టర్లు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం పచ్చదనం నిరంతరం జరగాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
### ప్రతి ఒక్కరు మొక్కలు నాటి ఆదర్శంగా నిలవాలి
### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
### మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటిన కలెక్టర్, ఎమ్మెల్యే



జయశంకర్ భూపాలపల్లి, స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం నిరంతరం జరగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం లో భాగంగా భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 18, 19 వార్డుల ప్రధాన కూడలిలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమన్ని అధికారులు, ప్రజల సహకారంతో జిల్లాలో విజయవంతంగా అమలు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని, స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం ఐదు రోజులే కాకుండా నిరంతరం జరగాలని సూచించారు. ప్రజలు ఇండ్ల పరిసరాలు, గ్రామాలు, మున్సిపాలిటీలో ప్రతి ఇంటిలో మొక్కలు నాటి సంరక్షిస్తే పచ్చదనం ఏర్పడి మంచి వాతావరణం నెలకొంటుందని కలెక్టర్ సూచించారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ... ప్రతి ఇంటిలో కచ్చితంగా మొక్కలు నాటి చిన్నపిల్లల మాదిరి చెట్లను కాపాడితే అవి తిరిగి మనల్ని కాపాడతాయని అన్నారు. వానాకాలంలో సీజనల్ వ్యాధుల బారిన పడకుండా పారిశుధ్య పనులు నిర్వహించాలని ప్రతి ఒక్కరు ఇంటి ఆవరణలో మొక్కలు నాటి పచ్చదనం పెంచి ఆదర్శంగా నిలవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్కోడా కారు పల్టీ ఇద్దరికి గాయాలు

రంగారెడ్డి: హయత్ నగర్ లక్ష్మారెడ్డి పాలెం వద్ద జాతీయ రహదారిపై స్కోడా కార్ పల్టీలు కొట్టడంతో కారులో ఉన్న నలుగురిలో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా మరో ఇద్దరూ స్వల్ప గాయలతో బయటపడ్డారు. హైదరాబాద్ కే బి హెచ్ పి నుండి ఆంధ్రప్రదేశ్ చిలకలూరిపేటకు వెళుతుండగా హయత్ నగర్ లక్ష్మ రెడ్డి పాలెం వద్ద జాతీయ రహదారి పనులు జరుగుతుండగా ఫ్లైఓవర్ నిర్మాణం కోసం తీసిన గుంత వద్ద కారు పల్టీ కొట్టింది.జాతీయ రహదారి పనుల వద్ద ఎలాంటి సైన్ బోర్డు ఏర్పాటు చేయకపోవడంతో ఇది రెండవ ఘటన జరిగింది. రోడ్డు మరియు ఫ్లైఓవర్ నిర్మాణ పనులు చేస్తుండగా అక్కడ ఎటువంటి సైన్ బోర్డ్స్ లేకపోవడంతో కారు అదుపు తప్పు పల్టీ కొట్టిందని బాధితులు తెలిపారు.పనులు జరిగే దగ్గర ఎటువంటి సైన్ బోర్డ్స్ పెట్టని కాంట్రాక్టర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని తాము కూడా కాంట్రాక్టర్ పై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని బాధితులు తెలిపారు.

# వన మహోత్సవ మొక్కల సంరక్షణ పై ప్రత్యేక దృష్టి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
### 147 హెక్టార్లలో సింగరేణి ఆర్జి 3 ద్వారా మొక్కలు పెంపకం
### ×రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని సింగరేణి ఆర్జి 3 లో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



కమాన్ పూర్: వన మహోత్సవం క్రింద నాటే మొక్కల సంరక్షణ పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని సింగరేణి ఆర్జి 3 పరిధిలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి పాల్గొన్నారు.ఆర్జి 3 బొగ్గు బ్లాక్ పరిధిలో నర్సరీని కలెక్టర్ సందర్శించి మొక్కల పెంపకం విధానాన్ని తనిఖీ చేశారు. వన మహోత్సవం కార్యక్రమం కింద చేపట్టిన మొక్కల పెంపకం లక్ష్యాలు, వాటి సంరక్షణకు తీసుకుంటున్న చర్యలు వంటి పలు అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వన మహోత్సవం కార్యక్రమం కింద ప్రస్తుతం సంవత్సరంలో సింగరేణి ఆర్జీ 3 పరిధిలో 147.6 హెక్టార్లలో మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని, దీనికి అనుగుణంగా ఓబి వద్ద 23 హెక్టార్లు , బ్లాక్ ప్లాంటేషన్ కింద 121.6 హెక్టార్లు, అవెంజర్ ప్లాంటేషన్ కింద 3 కిలోమీటర్ల మేర మొక్కలు నాటేందుకు అనువైన స్థలాలను గుర్తించి ఇప్పటి వరకు 70 వేల 480 మొక్కలు నాటడం జరిగిందని అన్నారు.వన మహోత్సవం కింద నిర్దేశించిన లక్ష్యం మేర మొక్కలు నాటి వాటి సంరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సింగరేణి పరిధిలో గ్రీనరీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని, పచ్చదనం పెంపొందించడం వల్ల పర్యావరణ కాలుష్యం తగ్గుతుందని, దీనిపై మరింత ఫోకస్ తో పని చేయాలని కలెక్టర్ సూచించారు.ఆర్జీ 3 పరిధిలో ఇప్పటివరకు 616 హెక్టార్ల స్థలంలో దాదాపు 10 లక్షల పైగా మొక్కలు నాటడం జరిగిందని, వీటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సింగరేణి నర్సరీ ద్వారా అవసరమైన మొక్కలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు.అనంతరం రత్నాపూర్ గ్రామంలోని ఓపెన్ కాస్టింగ్ వద్ద మొక్కలు నాటేందుకు గుర్తించిన స్థలంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ సింగరేణి అధికారులు మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి శివయ్య, సింగరేణి ఆర్ జి 3 జనరల్ మేనేజర్ సుధాకర్ రావు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యం

### ప్రజలకు సమర్ధవంతమైన సేవలు అందించగలం..
### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

రాజన్న సిరిసిల్ల: స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలు శుభ్రంగా ఉంచాలి.శుక్రవారం రోజున సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ సందర్శించి స్టేషన్ పరిసరాలను పరిశీలించి స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని స్టేషన్ లో పకడ్బందీగా 5ఎస్ అమలు చేయాలని అధికారులకు ఎస్పీ సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్లలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పరిసరాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటుగా పకడ్బందీగా 5ఎస్ అమలు చేయడం జరుగుతుందని స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే ఎలాంటి రోగాల బారిన పడకుండా ప్రజాలకు సమర్ధవంతమైన సేవలు అందించగలం అని పోలీస్ అధికారులకు, సిబ్బంది పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా చెట్లను నాడాలని సూచించారు. అనంతరం పట్టణ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసి స్టేషన్ పరిసరాలను, నమోదు అవుతున్న కేసుల వివరాలు, నమోదైన పలు కేసులు రికార్డ్ లు, స్టేషన్ రికార్డ్ లు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహిస్తే సహించేది లేదని,ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని,ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నడుస్తున్నాయని అడిగి తెలుసుకొని డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలన్నారు. ఎస్పీ వెంట అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ కృష్ణ, ఎస్.ఐ లు శ్రీనివాస్,సిబ్బంది ఉన్నారు.

# వేములవాడ పట్టణాన్ని మరింత అభివృద్ధి కి కృషి చేస్తా..

### ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ: పట్టణంలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరైన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా. వేములవాడ పట్టణాన్ని మరింత అభివృద్ధి చెందేలా కృషి చేస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వీటిడీఏ వేములవాడ టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ,నిధులు రూ. 30 లక్షలతో రాజరాజేశ్వర స్వామి దేవాలయం సమీపంలోని అంబేద్కర్ చౌరస్తా నూతనంగా తీర్చిదిద్దే పనులకు, వేములవాడ లోని మురుగు నీరు రాజన్న ఆలయ గుడి చెరువులో కలవకుండా వేములవాడ మున్సిపల్ నిధులు రూ. 3 కోట్లతో నిర్మాణానికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, మున్సిపల్ ఛైర్పర్సన్ రామతీర్థపు మాధవి తో కలిసి భూమి పూజ చేశారు. అనంతరం వీటిడీఏ నిధులు రూ. 2 కోట్లతో వేములవాడ ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో ఎకరం విస్తీర్ణంలో పార్క్, ఈ సందర్భంగా పార్క్ లో ఏర్పాటు చేసిన ఫౌంటెన్ ను నిర్మించగా, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. రాజన్న ఆలయ సమీపంలో ఉన్న అంబేద్కర్ కూడలి వద్ద ఏర్పాటు ఒక ఫౌంటెన్ ఏర్పాటు చేసి ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా ఒక మినీ పార్కు లాగా ఏర్పాటు చేస్తామని వివరించారు.గుడి చెరువులో కలుస్తున్న మురుగునీరు పట్టణ అవతలి వైపు నుండి తీసుకుపోవడానికి రూ.మూడు కోట్లతో నేడు భూమి పూజ చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు.

రాజన్న ఆలయానికి 50 కోట్ల నిధులు.మొదటి ప్రాధాన్యతలో ఆలయ విస్తరణ చేపడతామని, ఇటీవలే రాజన్న ఆలయానికి 50 కోట్ల నిధులను కేటాయించామని చెప్పారు. రాజన్న ఆలయ అభివృద్ధిపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించాం. వీలైనంత త్వరలో పనులు ప్రారంభిస్తామని ప్రకటించారు.గతంలో నేను శృంగేరి పీఠం ని దర్శించుకున్న సమయాన రాజన్న ఆలయ అభివృద్ధిపై వారితో చర్చించానని గుర్తు చేశారు.ఈ సందర్భంగా పార్క్ లో ఏర్పాటు చేసిన ఆట బొమ్మలు, పరికరాలు ప్రభుత్వ విప్, కలెక్టర్ అందరితో కలిసి పరిశీలించారు. పార్క్ ఆవరణలో ఆధునిక టెక్నాలజీతో టాయిలెట్స్ పురుషులు, మహిళల కోసం రెండు వేరువేరుగా నిర్మించాలని, దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, స్నాక్స్ కోసం స్టాల్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వ విప్ సూచించారు. పట్టణంలోని చిన్నారులకు మార్నింగ్, ఈవినింగ్ వాకర్స్ కు ఎంత ఉపయోగపడు తుందని పేర్కొన్నారు.కార్యక్రమాల్లో వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, పబ్లిక్ హెల్త్ ఈఈ సంపత్ రావు, కమిషనర్ అన్వేష్, వీటీడీఏ సెక్రటరీ అన్సారీ, తహసిల్దార్ అర్బన్ మహేష్ కుమార్, ఎంపీడీఓ రాజీవ్ మల్హోత్రా, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# దయచేసి నా పిల్లలకు ఎలాంటి హాని తలపెట్టొద్దు.. మృతి చెందిన రైతు అభ్యర్థన.!



నిజామాబాద్ జిల్లాలో దారుణ ఘటన చోటు చేసుకుంది. ధరణిలో భూమి నమోదు కాకపోవడంతో అప్పులు తీర్చే మార్గం కానరాక రైతు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. అర్గుల్ గ్రామానికి చెందిన కుంట రాజేష్ అనే వ్యక్తికి రెండెకరాల భూమి ఉంది. ఉన్న ఆ రెండెకరాలలోనే వివిధ రకాల కూరగాయలు పండించేవారు. రాజేష్ కు వ్యవసాయంతో పాటు బయట వ్యాపారాలతో దాదాపు రూ.12 లక్షల వరకు అప్పు ఉంది. దీంతో తనకున్న రెండెకరాలను అమ్మి అప్పులు తీరుద్దామని ప్రయత్నించారు. కానీ, తన భూమి ధరణిలో నమోదు కాకపోవడంతో అమ్మేందుకు వీలు పడలేదు. మరోవైపు అప్పుల వాళ్లు రోజూ ఫోన్లు చేసి తనను డబ్బులు కట్టాలని వేధించేవారు. దీంతో ఆ రైతు తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. ఇక ఈ బాధలు భరించలేక ఆత్మహత్య చేసుకుందామని నిర్ణయించుకున్నాడు. సెల్ఫోన్లో రైతు రాజేష్ తన బాధను వాయిస్ రికార్డు చేశారు. అనంతరం ఆ రైతు గ్రామ శివారులో చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. తన వాయిస్ రికార్డ్ లో తన పిల్లలు చిన్నవారని.. దయచేసి వారికి ఎలాంటి హాని తలపెట్టొద్దని రోదిస్తూ అభ్యర్థించారు. రైతు రాజేశ్కు భార్య లలిత, ఇద్దరు కుమారులు ఉన్నారు.

# భారత వన్డే జట్టులోకి డేంజరస్ బ్యాటర్ ఎంట్రీకి రంగం సిద్ధం..
## పవర్ ప్లేలో బౌలర్ల బెండ్ తీసేందుకు రెడీ..



శ్రీలంక పర్యటనలో వన్డే సిరీస్‌లో టీమిండియా పరువు పోయింది. స్టార్ ఆటగాళ్లు, రోహిత్ శర్మ సారథ్యంలోని టీమిండియా 2-0తో ఆతిథ్య శ్రీలంక చేతిలో ఓడిపోయింది.
ఈ సిరీస్ ఓటమి తర్వాత టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ కూడా తీవ్ర ఆగ్రహంతో ఉన్నాడు. భవిష్యత్తులో భారత వన్డే జట్టులో మార్పుల గురించి రోహిత్ శర్మ సూచించాడు. శ్రీలంక పర్యటనలో వన్డే సిరీస్‌లో శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, కేఎల్ రాహుల్, రిషబ్ పంత్, శివమ్ దూబే లాంటి బ్యాట్స్‌మెన్స్ ఘోర పరాజయాన్ని చవిచూశారు. వన్డే జట్టులో శ్రేయాస్ అయ్యర్, శివమ్ దూబే తమ స్థానాలను కోల్పోవచ్చు. కీలక బ్యాట్స్‌మన్ ఎంట్రీకి రంగం సిద్ధం.. ఓ ప్రమాదకరమైన బ్యాట్స్‌మెన్ ఉన్నాడు. అతడిని భారత వన్డే జట్టులో చేర్చుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. ఈ భారత బ్యాట్స్‌మన్ బౌలర్లపై జాలీ, దయ చూపించడు. బౌలర్లను ఉతికారేస్తుంటాడు. ఈ టాలెంటెడ్ బ్యాట్స్‌మెన్ మరెవరో కాదు యశస్వి జైస్వాల్. ఇప్పుడు భారత వన్డే జట్టులో ప్రమాదకరమైన ఓపెనర్ యశస్వి జైస్వాల్‌ను రంగంలోకి దించే సమయం ఆసన్నమైంది. యశస్వి జైస్వాల్ భారతదేశం తరపున ఇంకా ఏ వన్డే ఇంటర్నేషనల్ మ్యాచ్ ఆడలేదు. అయితే, అతనికి అవకాశం వస్తే ఈ ఫార్మాట్‌లో పరుగులు సాధించగల సామర్థ్యం అతనికి ఉంది. క్షణాల్లో మ్యాచ్‌ని మార్చడంలో యశస్వి జైస్వాల్ నిపుణుడు. యశస్వి జైస్వాల్‌కు చాలా వేగంగా పరుగులు చేయగల సత్తా ఉంది.
వన్డే జట్టులో యశస్వి జైస్వాల్ ఏ నంబర్‌తో ఆడగలడు?
భారత వన్డే జట్టులో యశస్వి జైస్వాల్ ఓపెనర్‌గా ఆడగలడు. వన్డే జట్టులో కెప్టెన్ రోహిత్ శర్మతో కలిసి ఇన్నింగ్స్‌ను ప్రారంభించే అవకాశం యశస్వి జైస్వాల్‌కు లభిస్తే, టీమిండియాకు ఎడమచేతి వాటం ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్‌గా బరిలోకి దిగనున్నాడు. కుడి, ఎడమ ఓపెనింగ్ కలయిక ఏ జట్టుకైనా చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఎందుకంటే, దీనితో పవర్-ప్లే సమయంలో ఫీల్డింగ్ జట్టుపై చాలా ఒత్తిడిని ఉంచవచ్చు. భారీగా పరుగులు స్కోర్ చేసే అవకాశం ఉంది. ఇప్పుడు అతిపెద్ద ప్రశ్న ఏమిటంటే, యశస్వి జైస్వాల్ ఓపెనింగ్ చేస్తే, శుభమాన్ గిల్ ఎక్కడ ఆడతాడు? అనేది తెలియాల్సి ఉంది.
టీమ్ ఇండియాలో కీలక మార్పు..
వన్డే జట్టులో యశస్వి జైస్వాల్ ఓపెనింగ్ చేస్తే, శుభ్‌మన్ గిల్‌ను 4వ ర్యాంక్‌లోకి మార్చవచ్చు. శుభ్‌మన్ గిల్ టెస్టు క్రికెట్‌లో 3వ స్థానంలో కూడా బ్యాటింగ్ చేస్తున్నాడు. నంబర్-3, నంబర్-4 బ్యాటింగ్ స్థానాల మధ్య చాలా తేడా లేదు. టెస్టు క్రికెట్‌లో శుభ్‌మన్ గిల్ నంబర్-3 బ్యాటింగ్ స్థానంలో రాణించగలిగితే, వన్డే క్రికెట్‌లో నంబర్-4 బ్యాటింగ్ స్థానంలో కూడా పరుగులు సాధించగలడు. ఇటువంటి పరిస్థితిలో, యశస్వి జైస్వాల్‌కు ఓపెనింగ్ మార్గం సుగమం అవుతుంది.
యశస్వి జైస్వాల్ కెరీర్..
యశస్వి జైస్వాల్ బ్యాట్‌తో కొన్ని బంతుల్లోనే మ్యాచ్ గమనాన్ని మార్చేస్తాడు. యశస్వి జైస్వాల్ క్రీజులోకి రాగానే కీలక బౌలర్లను కూడా దెబ్బతీయగలడు. యశస్వి జైస్వాల్ 23 టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లలో 82 ఫోర్లు,38 సిక్సులతో సహా 36.15 సగటు, 164.32 స్ట్రైక్ రేట్‌తో 723 పరుగులు చేశాడు. టీ20 ఇంటర్నేషనల్‌లో యశస్వి జైస్వాల్ 1 సెంచరీ, 5 హాఫ్ సెంచరీలు సాధించాడు. ఇది కాకుండా, యశస్వి జైస్వాల్ 9 టెస్ట్ మ్యాచ్‌ల్లో 68.53 సగటుతో 1028 పరుగులు చేశాడు. యశస్వి జైస్వాల్ టెస్ట్ క్రికెట్‌లో 2 డబుల్ సెంచరీలతో సహా 3 సెంచరీలు, 4 అర్ధ సెంచరీలు చేశాడు. యశస్వి జైస్వాల్ 52 %ఙూూ% మ్యాచ్‌లలో 150.61 స్ట్రైక్ రేట్‌తో 1607 పరుగులు చేశాడు. ఇందులో 198 ఫోర్లు, 64 సిక్సర్లు ఉన్నాయి. ఐపీఎల్‌లో యశస్వి జైస్వాల్ 2 సెంచరీలు, 9 హాఫ్ సెంచరీలు సాధించాడు. ఐపీఎల్‌లో యశస్వి జైస్వాల్ అత్యుత్తమ స్కోరు 124 పరుగులు.

# నీరజ్ చోప్రా మంచి మనసు..
## శ్రీజేశ్‌కు అరుదైన గౌరవం



భారత హాకీ జట్టు గోల్‌కీపర్ పీఆర్ శ్రీజేశ్‌కు అరుదైన గౌరవం దక్కింది. ప్యారిస్ ఒలింపిక్స్-2024 ముగింపు వేడుకల్లో భారత బృంద పతకధారిగా అతడు వ్యవహరించనున్నాడు.
కాంస్య పతకాల విజేత, షూటర్ మనూ భాకర్‌తో కలిసి ఫ్లాగ్‌బేరర్ హోదాలో ముందుండి నడవనున్నాడు.
భారత ఒలింపిక్ సంఘం ఈ మేరకు శుక్రవారం ప్రకటన విడుదల చేసింది. రెండు దశాబ్దాలుగా భారత హాకీకి వెన్నెముకగా ఉన్న శ్రీజేశ్ ఈ గౌరవానికి అర్హుడని పేర్కొంది. ఈ విషయం గురించి జావెలిన్ త్రోయర్, రజత పతక విజేత నీరజ్ చోప్రాతో చర్చించామని.. అందుకు అతడు సంతోషంగా ఒప్పుకొన్నాడని తెలిపింది. ఈ క్రమంలో శ్రీజేశ్ పేరును ఫ్లాగ్‌బేరర్‌గా ఎంపిక చేసినట్లు పేర్కొంది.
పతకాల ఖాతా తెరిచిన మనూ భాకర్
కాగా షూటర్ మనూ భాకర్ ప్యారిస్ ఒలింపిక్స్‌లో భారత పతకాల ఖాతా తెరిచిన విషయం తెలిసిందే. తొలుత మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత విభాగంలో కాంస్యం గెలిచిన ఈ హర్యానా షూటర్.. సరబ్‌జోత్ సింగ్‌తో కలిసి 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్లో మరో కాంస్యం కైవసం చేసుకుంది. తద్వారా ఒలింపిక్స్ ఒకే ఎడిషన్‌లో రెండు పతకాలు గెలిచిన తొలి భారత ప్లేయర్‌గా చరిత్ర సృష్టించింది.
ఈ క్రమంలో ఆమెను ఫ్లాగ్‌బేరర్‌గా ప్రకటించింది భారత ఒలింపిక్ సంఘం. మరోవైపు.. టోక్యోలో స్వర్ణం గెలిచిన జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా.. ప్యారిస్‌లో రజతంతో సరిపెట్టుకున్నాడు. అయినప్పటికీ.. వరుస ఒలింపిక్స్‌లో వ్యక్తిగత విభాగంలో రెండు పతకాలు గెలిచిన నాలుగో భారత ప్లేయర్‌గా రికార్డులకెక్కాడు. ఈ నేపథ్యంలో మనూతో పాటు ఫ్లాగ్‌బేరర్‌గా ఈ హర్యానా ఆటగాడు ఉంటాడని అంతా భావించారు.
అయితే, ?వరుసగా భారత హాకీ జట్టు రెండోసారి కాంస్యం గెలవడంలో కీలక పాత్ర పోషించిన గోల్ కీపర్ శ్రీజేశ్ వైపు ఒలింపిక్ సంఘం మొగ్గుచూపింది. ప్యారిస్‌లో రిటైర్మెంట్ ప్రకటించిన ఈ కేరళ క్రీడాకారుడు.. భారత క్రీడా రంగానికి చేసిన సేవలకు గుర్తింపుగా సముచిత గౌరవం ఇవ్వాలని భావించింది.
శ్రీజేశ్ పట్ల నీరజ్‌కు ఉన్న గౌరవానికి నిదర్శనం
ఈ విషయం గురించి భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు పీటీ ఉష మాట్లాడుతూ.. ''ముగింపు వేడుకల్లో శ్రీజేశ్‌ను ఫ్లాగ్‌బేరర్‌గా నియమించాలనుకుంటున్నామని నీరజ్ చోప్రాతో చెప్పాను. అందుకు బదులిస్తూ.. 'మేడమ్.. ఒకవేళ పతకధారిగా ఎవరు సరైనవ్యక్తి అని మీరు గనుక నన్ను అడిగితే.. నేను కూడా కచ్చితగా శ్రీ భాయ్ పేరునే చెపుతా' అన్నాడు.
శ్రీజేశ్ పట్ల నీరజ్‌కు ఉన్న గౌరవానికి ఇది నిదర్శనం. క్రీడా స్ఫూర్తితో తను ఇందుకు అంగీకరించాడు'' అని హర్షం వ్యక్తం చేశారు. కాగా ప్యారిస్ ఒలింపిక్స్-2024లో భారత్‌కు నాలుగు కాంస్యాలు(షూటింగ్‌లో మూడు, హాకీ 1), ఒక రజత పతకం(పురుషుల జావెలిన్ త్రో) దక్కింది. ఇక ఆగష్టు 11న ఒలింపిక్స్ ముగింపు వేడుకలు జరుగనున్నాయి. ఇక ఆరంభ వేడుకల్లో బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు, టేబుల్ టెన్నిస్ వెటరన్ ప్లేయర్ శరత్ కమల్ భారత బృంద పతకధారులుగా వ్యవహరించిన విషయం తెలిసిందే.

# టర్నింగ్ పిచ్‌లకు తగ్గట్టుగా బ్యాటర్ల ఎంపిక?



ఇంటర్నెట్ డెస్క్: శ్రీలంక చేతిలో అనూహ్యరీతిలో భారత్‌కు షాక్ తగిలింది. వన్డే సిరీస్‌ను ఆతిథ్య దేశం ఎగరేసుకుపోయింది. టీమ్‌ఇండియా కెప్టెన్ రోహిత్ మినహా ఎవరూ మెరుగైన ప్రదర్శన చేయకపోవడంతో లక్ష్య ఛేదనలో పర్యటక జట్టు తీవ్రంగా ఇబ్బంది పడింది.
ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్‌కు తొలి పర్యటనలోనే సిరీస్ ఓటమి ఎదురుకావడం గమనార్హం. అయితే, శ్రీలంక పిచ్‌లపై అవగాహన లేకపోవడం కూడా భారత బ్యాటర్లపై ప్రభావం చూపింది. భవిష్యత్తులో టర్నింగ్ పిచ్‌లకు తగ్గట్టుగా బ్యాటర్లను ఎంపిక చేయాలనే డిమాండ్లూ వచ్చాయి. ఇలాంటివాటిపై కెప్టెన్ రోహిత్ స్పందించాడు.
''శ్రీలంక పిచ్‌పై విభిన్న షాట్లను ప్రయత్నించాలని అనుకున్నాం. రివర్స్ స్వీప్, స్వీప్.. ఇలా ప్రతీ దానిని ఆడాలనుకున్నాం. కానీ, వాటిని సరిగ్గా వినియోగించుకోలేదని భావిస్తున్నా. సాధారణంగా ఇలాంటి ఆటతీరు కాదు మన బ్యాటర్లది. కొత్తగా ప్రయత్నించే క్రమంలో ఇబ్బందులు తప్పవు. మేం ఎలా ఆడాలనే దానిపై స్పష్టతతోనే ఉన్నాం. ఇన్నింగ్స్‌ను ముందుకుతీసుకెళ్లలేకపోయాం. ఇలాంటి పిచ్‌లపై ఆడేటప్పుడు బ్యాటర్లకు తమపై నమ్మకం ఉండాలి. షాట్ల ఎంపికలో ఏమాత్రం అజాగ్రత్త వహించినా వికెట్‌ను సమర్పించుకోవాల్సి ఉంటుంది. ప్రతిఒక్కరూ పిచ్‌ను అర్థం చేసుకొని ఆడాలి. తమ ప్రణాళికలకు అనుగుణంగా పిచ్ ఉంటే అంతా బాగుంటుంది. ఒకవేళ కఠినమైన సవాల్ ఎదురైనప్పుడు మనముందున్న ఆప్షన్లు ఏంటో చూడాలి. అప్పుడు స్ట్రైక్‌ను రొటేట్ చేయాలి. స్లో పిచ్‌లపై ఇదే టెక్నిక్ పాటించాలి. భారత బ్యాటర్లు చాలామంది స్లో పిచ్‌లపై ఆడినవారే. ఒక్కసారిగా బౌన్స్ అయ్యే పిచ్‌లపై మనం ఆడలేదు. అయితే, శ్రీలంకలో పిచ్‌పై టర్నింగ్ చాలా నెమ్మదిగా ఉంది. విభిన్నమైన పిచ్‌ల కోసం వేర్వేరు జట్లను ఏర్పాటుచేయాల్సిన అవసరం లేదనుకుంటా. ఇప్పుడు ఆడుతున్న ప్రతిఒక్కరూ నాణ్యమైన క్రికెటర్లే. శ్రీలంక స్పిన్నర్లే తమ పిచ్ పరిస్థితులను సద్వినియోగం చేసుకోవడంలో సక్సెస్ అయ్యారు. ఈ సిరీస్ ఓటమిపై మరీ ఎక్కువగా ఆలోచించాల్సిన అవసరం లేదు'' అని రోహిత్ వ్యాఖ్యానించాడు.

# ఒలింపిక్స్‌లో భారత్‌కు మరో పతకం..
## పురుషుల హాకీలో కాంస్యం కైవసం




పారిస్ ఒలింపిక్స్‌లో భారతదేశానికి మరో పతకం వచ్చి చేరింది. జాతీయ క్రీడ అయిన హాకీలో పురుషుల జట్టు కాంస్య పతకాన్ని కొల్లగొట్టింది.
తృటిలో ఫైనల్ అవకాశాన్ని కోల్పోయి స్పెయిన్‌తో జరిగిన కీలకమైన మ్యాచ్‌లో భారత్ సత్తా చాటింది. 2-1 తేడాతో స్పెయిన్‌ను ఓడించిన హాకీ ఆటగాళ్లు కాంస్య పతకాన్ని ముద్దాడారు. పురుషుల హాకీలో మూడో స్థానంలో నిలిచి భారతదేశం మెడలో మరో మెడల్ వేశారు. టోక్యో ఒలింపిక్స్ లో కూడా భారత జట్టు కాంస్యం కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. భారత హాకీ జట్టును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తదితరులు అభినందించారు.
ఉత్కంఠగా..
పతక పోరులో ఇరు జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. తొలి క్వార్టర్స్‌లో ఇరు జట్లకు ఒక్క గోల్ కూడా దక్కకపోవడంతో రెండో దశలో గోల్ కోసం తీవ్రంగా శ్రమించారు. రెండో క్వార్టర్ ఆరంభంలో 18వ నిమిషానికి స్పెయిన్ ఆటగాడు మార్క్ మిరల్లెస్ భారత్‌కు షాకిచ్చాడు. పెనాల్టీ స్ట్రోక్‌ను గోల్‌గా మార్చి ఆధిక్యంలో తీసుకొచ్చాడు. ఒత్తిడికి గురయిన భారత ఆటగాళ్లు గోల్ కోసం తీవ్రంగా శ్రమించారు. రెండో క్వార్టర్ చివరి దశలో లభించిన పెనాల్టీ కార్నర్‌ను కెప్టెన్ హర్మన్ ప్రీత్ సింగ్ గోల్ మార్చి బోణీ చేశాడు. దీంతో స్కోర్లు సమం అయ్యాయి.
రికార్డు విజయం
మూడో క్వార్టర్ ప్రారంభంలోనే పెనాల్టీ కార్నర్‌ను హర్మన్ ప్రీత్ మరోసారి గోల్‌గా చేయడంతో సంబరాలు మిన్నంటాయి. 2-1తో ఆధిక్యంలోకి వచ్చిన భారత్ చివరి వరకు అదే కొనసాగడంతో విజయం లభించింది. ప్రత్యర్థి జట్టు గోల్ కోసం ప్రయత్నించగా మనవాళ్లు అద్భుతంగా అడ్డుకుంటూనే గోల్స్ కోసం ప్రయత్నాలు చేశారు. చివరి వరకు స్పెయిన్ పోరాడినా నాలుగో స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఈ విజయంతో ఒలింపిక్స్‌లో భారత్ రికార్డు నెలకొల్పింది. 52 ఏళ్ల తర్వాత వరుసగా రెండు కాంస్య పతకాలు దక్కించుకున్న జట్టుగా నిలిచింది. 2020 టోక్యో ఒలింపిక్స్‌లోనూ భారత్ కాంస్యం గెలిచిన విషయం తెలిసిందే. 1968, 1972లో కూడా ఇలాగే వరుసగా కాంస్య పతకాలు గెలుచుకుంది.
ఒలింపిక్స్ కు శ్రీజేశ్ వీడ్కోలు
సెమీ ఫైనల్స్‌లో జర్మనీతో భారత హాకీ జట్టు హోరాహోరీగా తలపడింది. 3-2తో తృటిలో రజత పతకం భారత్‌కు చేజారింది. క్వార్టర్స్‌లో ప్రపంచ నంబర్ 2 జట్టు బ్రిటన్‌ను ఓడించిన విషయం తెలిసిందే. భారత హాకీ జట్టులో కీలక ఆటగాడిగా ఉన్న గోల్ కీపర్ శ్రీజేశ్‌కు ఇదే చివరి ఒలింపిక్స్ కావడం గమనార్హం. ఈ సందర్భంగా మ్యాచ్ ముగిసిన అనంతరం శ్రీజేశ్‌కు జట్టు ఆటగాళ్లంతా అభినందనలతో ముంచెత్తారు. చివరి ఒలింపిక్స్ కావడంతో శ్రీజేశ్‌కు కాంస్య పతకం అంకితం చేస్తారని చర్చ జరుగుతోంది.

# గోల్డెన్ బాయ్ ఒక మేస్త్రీ కొడుకు.. చందాలతో
## ఒలింపిక్స్‌లో చరిత్రను తిరగరాశాడు




పట్టుదల.. దేశానికి పతకం తీసుకురావాలనే కసి ముందు అతడిని కష్టాల సుడిగుండాలను సులువుగా దాటేలా చేశాయి. ఆర్థిక స్థితి బాగా లేకపోతే గ్రామస్తులు చందాలు వేసుకుని మరి సహాయం చేశారు.
గ్రామస్తుల నమ్మకం.. అతడి మొక్కవోని దీక్షకు ఒలింపిక్స్ గోల్డ్ మెడల్ వచ్చి వాలింది. మన గోల్డెన్ బాయ్ నీరజ్ చోప్రాను వెనక్కి నెట్టి స్వర్ణ పతకాన్ని ఎగురేసుకుపోయాడు. తన దేశానికి సుదీర్ఘ కాలంగా దక్కని గోల్డ్ మెడల్‌ను అందించాడు. అతడే అర్షద్ నదీమ్. ఒలింపిక్స్‌లో జావెలిన్ విభాగంలో చరిత్ర తిరగరాసేలా బల్లెం విసిరిన వీరుడు అర్షద్ నదీమ్ జీవితం చూస్తే అన్ని కష్టాలే కనిపిస్తాయి.
పారిస్ ఒలిపింక్స్‌లో బుధవారం జరిగిన జావెలిన్ త్రోలో 92.97 మీటర్ల దూరంలో బల్లెం విసిరి అర్షద్ నదీమ్ బంగారు పతకం ముద్దాడాడు. టోక్యో ఒలింపిక్స్ విజేత నీరజ్ చోప్రాకే గోల్డ్ మెడల్ అని అందరూ భావిస్తున్న తరుణంగా అనూహ్యంగా అర్షద్ నదీమ్ ఆ మెడల్‌ను చేజిక్కించుకున్నాడు. క్రీడా రంగం నివ్వెరపోయేలా చేసిన అర్షద్ నదీమ్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం. అతడి కఠోర శ్రమ.. కష్టాలు.. గ్రామస్తుల సహకారం వంటివి ఒక్క పాకిస్థాన్ ప్రజలకే కాదు ప్రపంచ ప్రజలందరికీ మంచి పాఠంగా పనికి వస్తుంది.
ఎవరు అర్షద్ నదీమ్?
పాకిస్థాన్‌లోని పంజాబ్ రాష్ట్రం మియాన్ చాను ప్రాంతంలోని ఖనేవాల్ అనే గ్రామంలో అర్షద్ నదీమ్ 2 జనవరి 1997న జన్మించాడు. తండ్రి మహమ్మద్ అష్రాఫ్ భవన నిర్మాణ రంగంలో కూలీగా పని చేస్తుండేవాడు. మొత్తం ఏడుగురి సంతానంలో నదీమ్ మూడోవాడు. చిన్నప్పటి నుంచి క్రీడలు అంటే నదీమ్‌కు చాలా ఆసక్తి. మంచి క్రికెటర్ దాగి ఉన్నాడు. జిల్లా స్థాయిలో నదీమ్ మంచి బౌలర్‌గా రాణించాడు. కోచ్ రషీద్ అహ్మద్ సాకీ నదీమ్‌ను గుర్తించి శిక్ష ఇచ్చాడు. అతడి కుటుంబం ఎంతటి దీనావస్థలో ఉండేది అంటే ఏడాదిలో ఒక్కసారి మాత్రమే మాంసాహారం తినేంత గడ్డు పరిస్థితులు ఉండేవి. ఒలింపిక్స్ లక్ష్యంగా నదీమ్ సన్నద్ధమయ్యాడు. అయితే ముందు షాట్‌పుట్, డిస్కస్ త్రోలో నదీమ్ ప్రయత్నాలు చేశాడు. కానీ జావెలిన్ త్రోలో సత్తా చాటడంతో దానిపై దృష్టి సారించాడు. పంజాబ్ యూత్ ఫెస్టివల్స్, ఇంటర్ బోర్డు మీట్‌లో వరుసగా స్వర్ణ పతకాలు కొల్లగొట్టడంతో ఒక్కసారిగా ఆ జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. ప్రతిభ చాటడంతో వివిధ ప్రభుత్వ విభాగాల నుంచి ఉద్యోగ అవకాశాలు లభించాయి. కానీ వాటన్నింటిని తిరస్కరించాడు. పూర్తిస్థాయిలో జావెలిన్ త్రోపై దృష్టి సారించాడు.
గాయాలు, ఆర్థిక కష్టాలు
జావెలిన్ త్రోలో పూర్తి స్థాయి శిక్షణను 2015లో మొదలుపెట్టి కసరత్తు ప్రారంభించాడు. ఆ మరుసటి ఏడాది 2016లో జరిగిన ఆసియా క్రీడల్లో నీరజ్ చోప్రాతో పోటీపడగా.. కాంస్యంతో నదీమ్ సరిపెట్టుకున్నాడు. 2022లో తొలిసారి 90 మీటర్ల మైలురాయిని దాటి కామన్‌వెల్త్ క్రీడల్లో స్వర్ణ పతకం గెలుచుకున్నాడు. ఇక ఒలింపిక్స్ లక్ష్యంగా నదీమ్ సాధన ప్రారంభించగా కష్టాలు మాత్రం తగ్గలేదు. ఆర్థిక పరిస్థితులు బాగాలేక 2023 ఆసియా క్రీడల్లో నదీమ్ పాల్గొనలేకపోయాడు.

# ఇతని వ్యక్తిత్వం ముందు ఒలింపిక్ పతకం చిన్నబోయింది..!

పోటీ అంటేనే గెలుపోటముల దోబూచులాట. గెలుపే ధ్యేయంగా పోరాడేవారు కొందరు ఉంటారు. గెలుపు కోసం పక్కవాడిని వెనక్కు లాగేవారు కూడా కొందరు. కానీ తనకంటే ముందున్నవాడు ఓడిపోకూడదని, అర్హతను గుర్తించి గెలుపు అంచు వరకు లాక్కెళ్లేవారు బహుశా కొద్దిమందే ఉంటారు. ఇలాంటి వారి వ్యక్తిత్వం ముందు ఏ ఆట, ఏ పోటీ కూడా సమతూకం కాదు. అలాంటి వ్యక్తిత్వం పారిస్ ఒలింపిక్స్ లో తళుక్కుమంది. మనిషి కృత్రిమంగా బ్రతికేస్తున్న ఈ కాలంలో తన వ్యక్తిత్వం ద్వారా ప్రపంచానికి దైవత్వం అంటే ఎలా ఉంటుందో చూపించాడు ఇవాన్ ఫెర్నాండెజ్.. ఆటతో కాకుండా తన వ్యక్తిత్వంతో ప్రపంచాన్ని తనవైపు తిప్పుకున్న ఇతని గురించి, పారిస్ ఒలింపిక్స్ లో చోటు చేసుకున్న సంఘటన గురించి తెలుసుకుంటే.. ప్రతి రంగానికి ఓ గొప్ప లక్ష్యం ఉంటుంది. సినిమా ప్రపంచానికి ఆస్కార్ అవార్డు, కొన్ని రంగాలకు నోబుల్ ప్రైజ్, క్రీడలకు ఒలింపిక్ పతకాలు ఇలా.. ఆయా రంగాలలో నిష్టాతులకు గుర్తింపు ఇస్తాయి. ప్రస్తుతం పారిస్ లో ఒలింపిక్స్ పోటీలు జరుగుతున్న నేపథ్యంలో ఒక ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది.
కెన్యా ఆటగాడు అబెల్ ముతాయ్ రన్నింగ్ రేసులో ముందున్నాడు, గెలుపు వైపుకు పరుగు పెడుతున్నాడు. తన ముందున్న ఒక గీతను చూసి అదే ఫినిషింగ్ లైన్అని పొరబడ్డాడు. పరుగు పూర్తైందనే ఆలోచనతో ఆగిపోయాడు. అతను కెన్యా ఆటగాడు.. అతనిలో పరిగెత్తే ప్రతిభ ఉంది కాని అతనికి పారిస్ స్థానిక భాష తెలియదు. దీంతో అతను విన్నింగ్ లైన్ అదే అనుకున్నాడు. అతని వెనుకే స్పానిష్ కు చెందిన ఇవాన్ ఫెర్నాండెజ్ పరిగెడుతూ వస్తున్నాడు. అతను అబెల్ ముతాయ్ ను పట్టించుకోకుండా ముందుకు పరిగెత్తి ఉంటే పారిస్ ఒలింపిక్స్ లో బంగారు పతకం గెలిచేవాడు. కానీ అతను ఆ పని చేయలేదు. అతనిలో ఉన్న మానవత్వం అతన్ని ముందుకు వెళ్లనివ్వలేదు. అతను నేరుగా అబెల్ ముతాయ్ వీపును తడుతూ "విజయం కోసం ఇంకా పరిగెత్తాలి.. పరిగెత్తు" అని అబెల్ ముతాయ్ ని ముందుకు ప్రోత్సహించాడు. ఫలితంగా అబెల్ ముతాయ్ అసలైన ఫినిషింగ్ లైన్ ను చేరుకుని పారిస్ ఒలింపిక్స్ లో బంగారు పతకాన్ని సాధించాడు. ఇవాన్ ఫెర్నాండెజ్ రన్నరప్ గా నిలిచాడు. ఈ సంఘటన జరిగిన తరువాత ఓ జర్నలిస్టు ఇవాన్ ఫెర్నాండెజ్ ను ఇంటర్వ్యూ చేశాడు. జర్నలిస్ట్ కు, ఇవాన్ కు మధ్య జరిగిన సంభాషణ మనిషిలో ఉండే దైవత్వాన్ని తెలియజేస్తుంది. వారి సంభాషణ ఇలా సాగింది..

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**